

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 5 | జూలై | 2025 | పేజీలు : 22


### రెప్పపాటులో నిండు ప్రాణాలు

### సజీవ దహనమైన

# ఇద్దరు డ్రైవర్లు, క్లీనర్లు



మరిపెడ,జూలై 04,మేజర్ న్యూస్ సూర్య....

రెప్పపాటులో మూడు నిండు ప్రాణాలు అగ్నికి ఆహుతయ్యాయి. ఎదురెదురుగా వస్తున్న రెండు లారీలు ఢీ కొని మంటలు చెలరేగి ఇద్దరు డ్రైవర్లు,ఓ క్లీనర్ మృత్యు వాత పడ్డారు. ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం యల్లంపేట స్టేజీ సమీపంలో జాతీయ రహదారి 563పై శుక్రవారం తెల్లవారుజామున జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మిగతా 2లో..

రెండు లారీలు ఢీ..

చెలరేగిన మంటలు

ఉపాధి కోసం వచ్చి

అనంత లోకానికి

### మరోసారి ఏజెన్సీలో పేలిన

# మావోల బాంబ్



వెంకటాపురం నూగురు, జూలై 4 (మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని ముకునూరు గుట్టలో మరోసారి మావోయిస్టు అమర్చిన ఎల్ఈడి బాంబు శుక్రవారం పేలింది. ఈ క్రమంలో వంట చెరుకు కోసం అడవిలోకి వెళ్లిన వెంకటాపురం మండలం మిగతా 2లో..

తీవ్రంగా గాయపడ్డ ఆదివాసి

గిరిజనుడు సోయం కామయ్య

వంట చెరుకు కోసం

వెళ్లడంతో జరిగిన ప్రమాదం

ఆందోళనలో ఆదివాసి గిరిజనులు



## దీప్తా క్రమంలో అమ్మవారి దర్శనం

పోటెత్తిన భక్తులు

తొమ్మిదో రోజుకు చేరిన శాకంబరి

నవరాత్ర మహోత్సవాలు

## ఏడాదిన్నరగా ఎదురుచూపులే

మండలానికి రెండు వందల నలభై

ఐదు కుట్టుమిషన్లు మంజూరు

ఎన్నికల కోడ్ తో

ఆగిపోయిన పంపిణీ

తుప్పు పడుతున్న కుట్టు మిషిన్లు

ఇకనైన పంపిణీకి

మొక్షం కలిగేనా ..?

2 లో





సూర్య

ఆత్మకూరు ప్రత్యేక అధికారి గారు మమ్ములను చూడరా



2 లో

### సూర్య న్యూస్ ఎఫెక్ట్

## వెలిగిన వీధి లైట్లు

## దేవుని సొత్తుకు దిక్కేది..!

వీరభద్రుడి ఆభరణాల లాకర్లు ధ్వంసం

దేవాదాయ శాఖ అధికారుల నిర్లక్ష్యం

2 లో



# మరోసారి ఏజెన్సీలో పేలిన మావోల బాంబ్

మొదటి పేజీ తరువాయి..




ముగునూరుపాలెం గ్రామానికి చెందిన సోయం కామయ్య బాంబు పేలుడికి తీవ్ర గాయాలయ్యాయి. సహచర గ్రామస్తులు విషయం తెలుసుకొని కామయ్యను అడవి మార్గం గుండా జోలె కట్టుకొని స్వగ్రామానికి తరలించారు. ఈ ప్రమాదంలో కామయ్య ఎడమకాలు తీవ్రంగా గాయమైనట్టు సమాచారం. ఏజెన్సీలో వరుసగా జరుగుతున్న సంఘటన నేపథ్యంలో ఆదివాసి గిరిజనులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే కూంబింగ్ బలగాల కోసం మావోయిస్టుల అమర్చిన బాంబులు పెళ్లి పలువురు మృత్యువాత పడగా మరోసారి అటువంటి ప్రమాదమే జరగడంతో అడవిపైన ఆధారపడి జీవిస్తున్న ఆదివాసులు భవిష్యత్తు అగమ్య గోచరంగా మారింది.

## సూర్య న్యూస్ ఎఫెక్ట్ వెలిగిన వీధి లైట్లు

ఆత్మకూరు జులై 04 ,మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండల కేంద్రంలో జాతీయ రహదారి 163 సెంటర్ లో వీధి లైట్లు లైట్లు గత కొంతకాలంగా వెలగడం లేదు. అధికారుల పర్యవేక్షణ లేనందున వీధి దీపాలు గుడ్డి దీపాలు అయినాయి. ఆత్మకూరు ప్రత్యేక అధికారి గారూ ..మమ్ములను చూడరా' అని సూర్య పేపర్లో రావడంతో సంబంధిత అధికారులు స్పందించి వీధిలైట్లకు మరమ్మతులు చేసి వెలిగించారు. కొన్ని నెలలుగా వీధి దీపాలు గుడ్డిదీపాలు అయినాయని సూర్య పేపర్లో రావడం వలన అధికారులు స్పందించి వీధిలైట్లు వెలిగించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## దేవుని సొత్తుకు దిక్కేది..!



భీమదేవరపల్లి, జూలై 04(మేజర్ న్యూస్ సూర్య): ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో దేవాదాయ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. స్వామివారికి సంబంధించిన ఆభరణాలకు రక్షణ లేకుండా పోయింది. గత ఐదేళ్లుగా బ్యాంకు లాకర్ తెరిచి ఆభరణాలను లెక్కించకుండా అధికారులు అలసత్వం ప్రదర్శించారు. 2019 లో ఆలయ ఈవోగా పనిచేసిన కుమ్మరి సులోచన బదిలీపై వెళ్లే సమయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి స్వామివారి ఆభరణాలను సరెండర్ చేయలేదు. ఈ క్రమంలో ఆమె లాకర్ తాళాలు పొడగొట్టి బాధ్యత రాహిత్యంగా వ్యవహరించిన తీరు పలు విమర్శలకు తావు తీసింది. దీంతో స్పందించిన దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు శుక్రవారం రెవెన్యూ అధికారులు, పోలీస్ అధికారుల సమక్షంలో స్థానిక యూనియన్ బ్యాంకు లోని కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయానికి చెందిన 67,73,74 లాకర్లను, ఆలయంలోని మరొక లాకర్ ను పగులగొట్టారు. అందులో ఉన్న ఆభరణాలను ఆలయంలో భద్రపరిచారు. మిశ్రమ బంగారం, వెండి ఆభరణాల లెక్కింపు అనంతరం వివరాలను వెల్లడిస్తామని దేవాదాయ, ధర్మాదాయ శాఖ జ్యువెలరీ వెరిఫికేషన్ ఆఫీసర్ అంజనాదేవి, అసిస్టెంట్ కమిషనర్ రామల సునీత వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ఆలయ ఈవోలు కిషన్ రావు, రజిని కుమారి, ఉడతల వెంకన్న, మారుతి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# రెప్పపాటులో నిండు ప్రాణాలు

# సజీవ దహనమైన ఇద్దరు డ్రైవర్లు, క్లీనరు

మొదటి పేజీ తరువాయి..

ప్రకారం రాజస్థాన్ రాష్ట్రం చెందిన సర్వాణ్ రాం(23) చాపల దాణ కోసం విజయవాడకు వచ్చారు. చాపల దాణ లోడ్ అయిన అనంతరం బయల్దేరారు. అదే క్రమంలో వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి పరిధిలోని



రాంనాథ్ తండాకు చెందిన గుగులోతు గణేష్(30) కరీంనగర్ నుంచి గ్రానైట్ లోడుతో కాకినాడ వెళ్తున్నాడు. కాగా మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం యల్లంపేట స్టేజీ సమీపంలో సర్వాణ్ రాం లారీ అదుపు తప్పి ఎదురుగా వస్తున్న కరీంనగర్ నుంచి కాకినాడకు గ్రానైట్ లోడుతో వెళ్తున్న లారీని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో మంటలు చెలరేగి డ్రైవర్లు గుగులోతు గణేష్, సర్వన్ రాం(23),క్లీనర్ బర్గత్ ఖాన్(23) సజీవ దహనమయ్యారు.





స్థానికులు స్పందించి పోలీసులకు సమాచారం ఇవ్వగా అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ఏడాదిన్నరగా ఎదురుచూపులే

టేకుమట్ల జులై 04 మేజర్ న్యూస్ సూర్య : మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశ్యంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం లో అప్పటి కలెక్టర్ భవేశ్ మిశ్రా టేకుమట్ల మండలానికి రెండు వందల నలభై ఐదు కుట్టుమిషన్లు మంజూరు చేశా రు. కాగా అవి మం జూరు అయిన వెంటనే శాసనసభ ఎన్నికల కోడ్ రావడంతో పంపిణీ ఆగిపో యింది. అప్పటి నుంచి ఏడాది న్నరా పూర్తి కావస్తున్న ఇప్పటి వరకు మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయలేదు. కుట్టు మిషన్ల పంపిణీకి మోక్షమెప్పుడస్తుందో అని లబ్ధిదారులు( మహిళలు) ఎదిరి చూస్తున్నారు.

### కోడ్ తో పంపిణీ నిలిపివేత..

బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ఎమ్మెల్యే గండ్ర వెం కటరమణారెడ్డి మండలంలోని రాఘవరెడ్డిపేట, వెలిశాల, టేకుమట్ల గ్రామాలలో కుట్టు మిషన్ల పంపిణీ అధికా రంగా ప్రారంభించి ఒక్కో గ్రా మంలో ఒక్కో లబ్ధిదారుడికి కుట్టు మిషన్ అందజేసి, మిగతవి అధికారులు అం దజేయాలని సూచించారు. మరుసటి రోజే ఎన్నికల కోడ్ రావడంతో పంపిణీని నిలిపి వేశారు. టేకుమట్ల గ్రామంలో ముగ్గురికి, రాఘవరెడ్డిపేట, వెలిశాల గ్రామాలలో ఒక్కొక్కరి చొప్పు న కుట్టుమిషన్లు అందిం చగా ఎన్నికల కోడ్ రావడంతో మధ్యతరంగా పంపిణీ ఆగిపోయింది..

### పక్క మండలాలలో జరిగిన ఘర్షణలే శాపమా...?

కాంగ్రెస్ ప్రభుత్వం అధి కా రంలోకి వచ్చిన తరువాత మొగుళ్ళపల్లి, చిట్యాల మండ లాలలో కుట్టు మిషన్ల పంపిణీ చేయగా ఆ కార్యక్రమాలలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకు లు కుట్టు మిషన్ల పంపిణీలో లబ్ధిదారుల ఎంపిక సరిగ్గా జరగలేదని కొన్ని చోట్ల, మొదట ఎంపిక చేసిన జాబితను మార్చేశారని



మరికొన్ని చోట్ల ఘర్షణలు జరిగాయి. దీంతో జిల్లా వ్యా ప్తంగా కుట్టు మిషన్ల పంపిణీ నిలిపివేసినట్లు సమాచారం.

### మూలకు మూలుగుతున్న కుట్టు మిషన్లు..

మండలంలోని టేకుమట్ల గ్రామంలో వంద, వెంకట్రావుపల్లి లో అరవై, రాఘవరెడ్డిపేటలో నలభై, వెలిశాలలో నలభై కుట్టు మిషన్లు ఆయా గ్రామాలలోని వివిధ ప్రభుత్వ భవణాలలో గత ఏడాదిన్నరగా మూలు గుతున్నాయి. కొన్ని గ్రామాల లో సరిగ్గా భద్రపరచకపోవడం మూలంగా తుప్పు పడుతున్నట్లు సమాచారం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకొని తుప్పు పట్టిన వాటి స్థానంలో కొత్త మిషన్లను మంజూరు చేయాలని మండలంలోని మహిళా సంఘాలు కోరుతున్నారు.

# జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

### జిల్లా ప్రజలు సహకరించాలి: జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్



ములుగు, సూర్యప్రతినిధి జులై 4 (మేజర్ న్యూస్): ములుగు జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని జూలై 4వ తేది నుండి 31 వరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి తెలిపారు. ఈ యాక్ట్ ప్రకారం పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు. బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పి సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని కోరారు.

## మృతుల కుటుంబాలకు బాల కిషోర్ రెడ్డి ఆర్థిక సహాయం

### రూ.5వేలు చొప్పున ఐదు బాధిత కుటుంబాలకు రూ.25 వేలు అందజేత



గీసుగొండ జూలై 4 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని ఎలుకుర్తి గ్రామానికి చెందిన మంద కనుకయ్య,కామగోని రాజు,కామగోని ప్రేమలత, మార్త వర లక్ష్మి,డుకిరె జ్యోతి పలు కారణలతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి మృతుల కుటుంబాలకు రూ.5వేలు చొప్పున రూ.15 వేలు పంపించగా కాంగ్రెస్ నాయకులు అల్లం మర్రెడ్డి,వీరగోని రాజుకుమార్,రడం భరత్ బాధిత కుటుంబాలకు అందచేశారు. కార్యక్రమంలో మాదాసి రాంబాబు,దౌడు రాజేష్,బోడిగే శోభన్ బాబు,గుడిపెల్లి ఇంద్రసేనారెడ్డి,శిరిషె శ్యామ్ సుందర్,అయిలోని జైపాల్ రెడ్డి,బోయిని స్వామి,బోయిని శ్రీను,కంచి కరుణా సాగర్,మార్త రాజ నర్సయ్య,మంద అనిల్,డుకిరె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చల్లా పరామర్శ..



గీసుగొండ జూలై 4 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని కొమ్మాల గ్రామ బిఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ వీరాటి రవీందర్ రెడ్డి కొద్దిరోజుల క్రితం ప్ర మాదవశాత్తు కరెంట్ షాక్ గురై హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసు పత్రిలో చికిత్స పొందుతు న్నారు.ఈ సందర్భంగా శుక్రవారం పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి రవీందర్ రెడ్డిని పరామర్శించారు.ప్రమాదానికి గల కారణాలను వారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి



నెక్కొండ జూలై 4 మేజర్ న్యూస్ (సూర్య): జూలై 9న నిర్వహించే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య పిలుపునిచ్చారు. సిఐటియు నెక్కొండ మండల ఉపాధ్యక్షులు ఈదునూరి సాయిలు అధ్యక్షతన గురువారం నెక్కొండలో జరిగిన సమావేశంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య మాట్లాడుతూ జూలై 9న ఆల్ ట్రేడ్ యూనియన్ల స్వతంత్ర ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగే సమ్మెలో పంచాయతీ ఉద్యోగ కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు . శతాబ్దాలకు పూర్వమే కార్మిక వర్గం తమ హక్కుల కోసం నిరంతరం అనేక పోరాటాలు చేసి ఉద్యమించిన ఫలితంగా సాధించుకున్నటువంటి 29 కేంద్ర కార్మిక చట్టాలను రద్దుచేసి కేంద్ర ప్రభుత్వం నాలుగు కోడ్స్ తీసుకొచ్చి అమలు చేయుటకుప పూనుకుంటుందన్నారు .నాలుగు లేబర్ కోడ్స్ అమలులోకి వస్తే కార్మికులు సమ్మె చేసే హక్కు, ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు అమలు లేకుండా పోయే పరిస్థితి ఉందన్నారు. వ అందుకే పంచాయతీ ఉద్యోగ కార్మికులందరూ పాల్గొని నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలపై ప్రైవేటీకరణ ఆపాలని, స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వమే నిధులు కేటాయించాలని, పంచాయతీ సిబ్బందిని. 2 వ పి అర్ సి పరిధిలోకి తీసుకోవాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని, చట్టబద్ధమైన పీఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సౌకర్యాలు అమలు చేయాలని కనీస వేతనం 26,000గా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ సిబ్బందికి బకాయి వేతనాలతో సహా గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని పంచాయతీ సిబ్బందికి ఉరి తాడుగా ఉన్నటువంటి జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధాన రద్దు చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శి గా నియమించాలని రిటైర్మెంట్ బెనిఫిట్ అయిదు లక్షలు మరియు ఇన్సూరెన్స్ సౌకర్యం 10 లక్షల అమలు చేయాలని తదితర డిమాండ్లతో ఒక్కరోజు సమ్మెలో భాగంగా జూలై 9న సమ్మెలోకి వెళుతున్నామని ఆరోజు సమ్మెలో కార్మిక వర్గం అంతా మండల కేంద్రాలలో జరిగే బందులో పాల్గొని ర్యాలీలతో నిరసన వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో మెరుగు మదర్ బస్కె శ్రీనివాస్ కనకం కృష్ణ పున్నం సారీస్ లక్ష్మణ్ వెంకటేష్ జన్ను సూరమ్మ నాగమ్మ సబిత ఉపేంద్ర సుజాత తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి ఫీల్ ఎంక్వయిరీ ఫైళ్లను పరిశీలించిన రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్



నెల్లికుదురు జూలై 4 మేజర్ న్యూస్(సూర్య): భూభారతిరెవెన్యూ సదస్సులు నిర్దిష్టమైన సమయంలో సరైన పద్ధతిలో నిర్వహించాలని తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్ అన్నారు.శుక్రవారంమండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్నితొర్రూరు రెవిన్యూ డివిజనల్ అధికారి సందర్శించి, ఎంక్వయిరీ ఫై లను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులలో భాగంగా ఫీల్ ఎంక్వయిరీ కి వెళ్ళినప్పుడునిర్దిష్ట సమయంతోపాటుసరైన రీతిలోపరిశీలన పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలోతహసిల్దార్ చందా నరేష్,డిప్యూటీ తాసిల్దార్ తరంగిణి,ఆర్ ఐ రామకిష్ణ,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉనికి కోసం పెద్ది, టిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆరాటం



నెక్కొండ జూలై 4: గత ప్రభుత్వం కేవలం మాటలతోనే కాలం వెళ్లబుచ్చిందనీ ,తమ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మాణాత్మక కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న ప్రభుత్వమని పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి అన్నారు. కేవలం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జీవోలు తెచ్చి మళ్ళీ అధికారంలోకి రావాలని ప్రయత్నించారని ఆరోపించారు. నెక్కొండ మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో దొంతి మాధవ మాధవ రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలును చూసి ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే టిఆర్ఎస్ పార్టీ నాయకులు సిగ్గు తెచ్చుకోవాలన్నారు. కేవలం శాసనసభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జీవోలు తెచ్చుకొని పబ్బం గడిపిన నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు చేయలేని అభివృద్ధి అనతి కాలంలోనే నర్సంపేట శాసనసభ్యులు మాధవ రెడ్డి చేశారన్నారు. కాంగ్రెస్ హయాంలో చేస్తున్న అభివృద్ధిని చూసి ,సంక్షేమ పథకాల అమలు, రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు బోనస్, రైతు భరోసా, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు లాంటి ఎన్నో కార్యక్రమాలను చూసి ఓర్వలేని గుణం ఎందుకు అని ప్రశ్నించారు. ఇంకా మూడు సంవత్సరాలు మిగిలి ఉందనీ ,తప్పకుండా గొప్ప అభివృద్ధి చేస్తాం అన్నారు.గత 40 సంవత్సరాలుగా ప్రజలకు అందుబాటులో ఉంటూ నర్సంపేట అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న నాయకుడు దొంతి మాధవ రెడ్డిని చూసి సిగ్గు తెచ్చుకోవాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ విజయాలు సాధించి టిఆర్ఎస్ పార్టీ నాయకులకు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి తగిన బుద్ధి చెప్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్కీ అశోక్ ,నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయి కృష్ణ ,కొల్లి వెంకట సుబ్బారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మెర బోయిన రమేష్, నెక్కొండ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావుల తిరుపతిరెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు మాదాటి శ్రీనివాస్, ఆవుల శ్రీనివాస్ ,బత్తుల సుబ్బారెడ్డి ,ఈదునూరి ప్రభాకర్ నెక్కొండ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్ బాదవతి సూర్య బానోతు చిన్న తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, ఉద్యమ కారుడు తొలి అమరుడు దొడ్డి కొమరయ్య

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు, సూర్యప్రతినిధి జులై 4 (మేజర్ న్యూస్): తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, ఉద్యమ కారుడు తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శుక్రవారం దొడ్డి కొమరయ్య 79వవర్ధంతి పురస్కరించుకొని జిల్లా సంక్షేమ భవన్లో వెనుకబడిన తరగతుల అభివృద్ధిశాఖ అధ్వర్యంలో దొడ్డి కొమరయ్య వర్ధంతినిఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కొమురయ్య చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభమవడానికి భూమికోసం, భుక్తికోసం, విముక్తి ఉద్యమంగా పోరాటం మారడానికి దొడ్డి కొమరయ్య అమరత్వమే ప్రధాన కారణం, తెలంగాణ సాయుధ పోరాటానికి మహోన్నత ఉద్యమానికి ఆద్యుడు, తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సర్దార్ సింగ్, నరిగె రాజుకుమార్, జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు, సాంబయ్య జిల్లా కురుమ సంఘం ఉప అధ్యక్షుడు, యార మల్లయ్య, గోవింద రాజుకుమార్, కురుమ యువ చైతన్య అధ్యక్షుడు నరిగె సంపత్, ములుగు మండల అధ్యక్షుడు రాసా కుమార్ ములుగు జిల్లా కోశాధికారి, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియషణ్ ములుగు జిల్లా అధ్యక్షుడు గుల్లగట్టు సంజీవ, ఎస్సీ వెల్ఫేర్ అధికారి లక్ష్మన్, బిసి కార్యాలయ సిబ్బంది, బిసి వెల్ఫేర్ శాఖా ఉద్యోగులు సరిత, మానస, రేణుక, సాడలు, కుమారస్వామి, ప్రతాప్, గోపాల్ చారి రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జులై 04 మేజర్ న్యూస్: దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. బీసీ సామాజిక ఉద్యమ నాయకుడు దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేల రాలిన తొలి అమరుడని తెలిపారు. నిజాం నిరంకుశ పాలన నుంచి ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చేందుకు ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు తన ప్రాణాలు ఫణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని, ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, బీసీ సంక్షేమ అధికారి. క్రాంతి కిరణ్, ఆర్డిఓ రవి, ఇతర శాఖల అధికారులు, బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# భూభారతి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జులై 04 మేజర్ న్యూస్:భూ భారతి రెవెన్యూ2 సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి తహశీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించాలని షెడ్యూల్ సిద్ధం చేసి నోటీసులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తహసీల్దార్లను ఆదేశించారు.శుక్రవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో భూ భారతి రెవెన్యూ సదస్సుల దరఖాస్తులు పరిష్కారానికి చేపట్టిన చర్యలు, ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ ప్రగతిపై రెవెన్యూ, గృహ నిర్మాణ, పంచాయతీ రాజ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్లతో మండలాల వారీగా భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల వివరాలు, నోటీసులు జారీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల పరిష్కారానికి తగిన షెడ్యూల్ సిద్ధం చేసి, దరఖాస్తుదారులకు నోటీసులు జారీ చేయాలని, నోటీసుల్లో సూచించిన తేదీన విచారణ పూర్తి చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో 48,651 దరఖాస్తులు వచ్చాయని, కానీ ఇప్పటి వరకు 1600 నోటీసులు జారీ చేశారని వేగం పెంచాలని కలెక్టర్ వెల్లడించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆగస్టు 15వ తేది వరకు భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన అన్ని దరఖాస్తులు పరిష్కరించాల్సి ఉన్నందున అంతకుముందే దరఖాస్తుల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దరఖాస్తులు పరిష్కారంలో పురోగతి చాలా తక్కువగా ఉందని వేగం పెంచాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం9 ప్రస్తావిస్తూ ఇండ్ల నిర్మాణానికి మహిళా స్వయం సహాయక సంఘాలకు రుణాలు మంజూరు చేయాలని డిఆర్డీఓకు సూచించారు. ఇళ్ళు నిర్మాణానికి ఇసుక కొరత లేదని దశల వారిగా నిర్మాణ ప్రగతిపై నిధులు జమ జరుగుతుందని జాప్యం చేయక నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. జిల్లాలో మొత్తం 4779 ఇండ్లు మంజూరు అయ్యాయని 1558 ఇండ్లు గ్రౌండింగ్ అయ్యాయని, 2794 ఇళ్ల మంజూరు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. మంజూరు ఉత్తర్వులు జారీ చేసిన ఇండ్లు నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ రవి, డిపిఓ వీరభద్రయ్య, డిఆర్డీఓ బాలకృష్ణ, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడీఓలు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శం



### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,జూలై 4,మేజర్ న్యూస్ (సూర్య): మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శమని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ జిల్లా అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య వర్ధంతి, కొణిజెటి రోశయ్య జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దొడ్డి కొమురయ్య, కొణిజెటి రోశయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ,దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేల రాలిన తొలి అమరుడని, నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛ వాయువులు పీల్చేందుకు ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు ప్రాణాలు పణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని , ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు.

**కొణిజేటి రోశయ్య కు ఘన నివాళులు**

కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక శాఖ మంత్రిగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మర్రి చెన్నారెడ్డి కోట్ల విజయభాస్కర్ రెడ్డి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి వైయస్సార్ హయాంలో ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేశారని, ఆర్థిక శాఖ తోపాటు రోడ్లు భవనాలు రవాణా శాఖ మంత్రిగా హౌసింగ్ శాఖ మంత్రిగా విద్యుత్ శాఖ మంత్రిగా హోమ్ మినిస్టర్ వైద్య ఆరోగ్యం, విద్యాశాఖ మంత్రిగా కూడా కొంతకాలం తన సేవలు అందించారని, వైయస్సార్ హఠాన్మరణం తర్వాత ముఖ్యమంత్రి గా కొంత కాలం సేవలు అందించారని , అనంతరం తమిళనాడు గవర్నర్ గా పని చేసారని తెలిపారు. మహనీయులను ఒక కులానికో, ఒక వర్గానికో పరిమితం చేయకుండా ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్అధికారిఎం.నరసింహస్వామి, డిసిఓ వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, ఉద్యానవన అధికారి మరియన్న, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, డిడి గ్రౌండ్ వాటర్ సురేష్, మైనార్టీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు మదన్ గోపాల్, వినోద్, ఐడిఓసి లోని అన్ని విభాగాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధిగా రోశయ్య గొప్ప సేవలందించారు

### ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కే.రోశయ్య జయంతి వేడుకలు

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు, సూర్య ప్రతినిధి జులై 4 (మేజర్ న్యూస్): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు, కర్ణాటక మాజీ గవర్నర్ గా వ్యవహరించిన కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకుని శుక్రవారం కలెక్టరేట్ లో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, జిల్లా పౌర





సంబంధాల అధికారి యండి రఫిక్, కలెక్టరేట్ ఏఓ రాజ్ కుమార్, పర్యవేక్షకులు మహేష్ బాబు, సలీం రోశయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ఇతర రాష్ట్రాలకు గవర్నర్ గా విశిష్టమైన సేవలు అందించారని తెలిపారు. రోశయ్య రాజకీయ జీవితమంతా ప్రజల సంక్షేమం, నిస్వార్థ సేవకే అంకితమైందని ఆయన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొని రోశయ్య సేవల్ని స్మరించుకున్నారు.

# గ్రామాలలో నిద్రపోతున్న నిఘా నేత్రాలు



నడికూడ, జులై 5, మేజర్ న్యూస్ సూర్య : నడి కూడ మండల కేంద్రంతో పాటు ఇతర గ్రామాలలో గతంలో పనిచేసిన పోలీస్ అధికారులు ప్రజా ప్రతినిధులు గ్రామస్తుల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. గతంలో పరకాల ఏసీపీగా పనిచేసిన సుధీంద్ర దత్ తన సిబ్బందితో నడికూడ మండలం కేంద్రంతో పాటు ఇతర గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేసి సీసీ కెమెరాల ఆవశ్యకతను తెలియజేయడంతో పాటు వాటి వల్ల ఉండే ఉపయోగాలను ప్రజలకు వివరించడంతో మండల పరిధిలోని దాదాపు అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. రోజులు, సంవత్సరాలు గడిచిన తర్వాత పలు గ్రామాల్లో సాంకేతిక సమస్యతో పాటు సరైన మౌలిక వసతులు లేక సీసీ కెమెరాలు పని చేసేందుకు అవసరమైన పరిస్థితులు పట్టించు కోకపోవడంతో గ్రామాలలో పనిచేయకుండా ఉన్నాయి. దాంతో గ్రామాలలో

**మండలంలో ఆర్భాటంగా ప్రారంభించి వదిలేసిన అధికారులు, నేతలు**

**గ్రామాలలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితిలో అధికారులు**

జరుగుతున్న వరుస దొంగతనాలు అసాంఘిక కార్యకలాపాలు యువత చెడు వ్యసనాలకు పాల్పడు తున్నటువంటి వారి సమాచారం అధికారులకు అందడం లేదు. కొన్ని గ్రామాల్లో కొందరు యువకులు మత్తు పదార్థాలకు బానిసై వాటిని సేవిస్తూ పలువురికి ఇబ్బందులు కలిగిస్తున్నారు. గ్రామాల్లో ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు జరగడం దొంగతనాలు జరగడం సంఘటనలు జరిగినప్పుడు వాటికి సంబంధించిన సమాచారం సీసీ కెమెరాలు రికార్డింగ్ జరిగి పోలీసుల విచారణకు ఉపయోగపడి దోషులకు శిక్ష పడే అవకాశం ఉండేది. ఆర్భాటంగా ప్రారంభించి వాటిని గ్రామస్తులు అధికారులు పట్టించు కోకపోవడంతో చాలా ప్రాంతాల్లో నిరుపయోగంగా మారిందని ఆరోపణలు వినవస్తున్నాయి.

**ఆదర్శ గ్రామం వరికోల్ లో అంతే సంగతి**

నడికుడ మండలంలోని వరికోల్ గ్రామ నివాసి, బిఆర్ఎస్ పార్టీలో కీలక నేత ప్రస్తుత ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక చొరవ తో స్థానిక గ్రామపంచాయతీ లో వీడియో కాన్ఫరెన్స్ కు అవసరమైన సీసీ కెమెరాలు ఇతర పరికరాలను తన సొంత ఖర్చులతో అమర్చడంతో పాటు గ్రామంలోని పలు కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి దానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించారు. అయితే పాలకులు పట్టించు కోకపోవడం వలన గ్రామపంచాయతీలో ఉన్నటువంటి సీసీ కెమెరాలు ఇతర ప్రాంతాల్లో పనిచేస్తున్న సీసీ కెమెరాలు కూడా పనిచేయకపోవడంతో అవి నిరుపయోగంగా మారాయి. గ్రామంలో ఏదైనా సంఘటన జరిగితే అందుకు సమాచారం కూడా లభించడం లేదు. ఇప్పటికైనా పాలకులు అధికారులు స్పందించి సీసీ కెమెరాలు పనిచేసే విధంగా చూడాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

# దేశవ్యాప్త కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలి

### సిఐటియు జిల్లా అధ్యక్షులు బందు సాయిలు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జులై 04 మేజర్ న్యూస్: దేశవ్యాప్త కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బందు సాయిలు విజ్ఞప్తి చేశారు.జిల్లా కేంద్రంలో జూలై 9 దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె కరపత్రాల పంపిణి కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించిన సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బందు సాయిలు మాట్లాడుతూఈనెల 9న దేశవ్యాప్త సమ్మెలో కార్మికులంతా ఐక్యంగా పాల్గొనాలని,కార్మికులను బానిసత్వంలోకి నెట్టే 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలి.కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.26, వేలు గా ని నిర్ణయించాలి.కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుపరం చేయరాదని. ప్రభుత్వరంగ సంస్థల్లో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు.అసంఘటితరంగ కార్మికులను యూనివర్సల్ సోషల్ సెక్యూరిటీ స్కీమ్'ను ప్రవేశపెట్టి గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేంద్ర బడ్జెట్ నిధుల కేటాయింపు పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, సహాయ కార్యదర్శి ఆకుదారి రమేష్ , జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం దేవేందర్, జిల్లా నాయకులు వెలిశెట్టి రాజయ్య, జిల్లా



నాయకులు శేఖర్,రవికుమార్, రాజేందర్,శంకర్,లక్ష్మణ్,మహేందర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# మెరుగైన వైద్య సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ఏటూరునాగారం జులై 4 మేజర్ న్యూస్ సూర్య: మెరుగైన వైద్య సేవలు అందించాలని, సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.శుక్రవారం ఏటూరునాగారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అకస్మిక తనిఖీ చేసి, హాస్పిటల్లోని, క్యాజువల్టీ, పి.ఎన్. సి., డెంగు వార్డులను పరిశీలించి, రోగుల యొక్క ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, అందు తున్న వైద్య సేవలు తీరును అలాగే మెనూ ప్రకారంగా అందజేస్తున్న భోజన సౌకర్యాన్ని రోగులను మొదలగు విషయాలను రోగులను అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్కు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆస్పటల్ సూపరిండెంట్ సురేష్ కు తెలిపారు. అలాగే హాస్పిటల్ బిల్డింగును పరిశీలించి కారిడార్లో లీకవుతున్న నీటి తిరును కూడా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరిండెంట్ డాక్టర్ సురేష్ ఆసుపత్రి స్టాఫ్ నర్సులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి రోశయ్య సేవలు మరువలేనివి

### కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జులై 04 మేజర్ న్యూస్: మాజీ ముఖ్య మంత్రి కొణిజేటి రోశయ్య సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. రోశయ్య జయంతిని పురస్కరించుకుని గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా యువజన క్రీడలు శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని రోశయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ఇతర రాష్ట్రాలకు గవర్నర్ గా విశిష్టమైన సేవలు అందించారని తెలిపారు. రోశయ్య రాజకీయ జీవితమంతా ప్రజల సంక్షేమం, నిస్వార్థ సేవకే అంకితమైందని ఆయన సేవలను గుర్తు చేశారు. ఆచరణలో సాధారణత, పరిపాలనలో ప్రతిభ ఆయన ప్రత్యేకతని కొనియాడారు. ఉమ్మడి రాష్ట్రంలో 16 సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఘనత రోశయ్యకు దక్కుతుందని తెలిపారు.సుదీర్ఘ కాలం ప్రజా ప్రతినిధిగా సేవలు అందించిన రోశయ్య జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది రోశయ్య సేవల్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రఘు, ఆర్డిఓ రవి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేటు పాఠశాలల్లో రాయితీ ఇవ్వాలి

గణపురం రూరల్ జులై 04 మేజర్ న్యూస్ సూర్య:ప్రైవేటు పాఠశాలల్లో విద్య హక్కు చట్టం ప్రకారం బడుగు బలహీన వర్గాల పేద పిల్లలకు 25 శాతం ఉచిత విద్యను అందించాలని అంబేద్కర్ సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శుక్రవారం గణపురం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ పాఠశాలల్లో విద్య హక్కు చట్టం ప్రకారం బడుగు బలహీన వర్గాల పేద పిల్లలకు 25 శాతం ఉచిత విద్యను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం లో పొందుపరిచిన ఆర్టికల్ 12 (1) సి విద్య హక్కు చట్టం ప్రకారం 6 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల వయసు గల పేద పిల్లలకు ఉచిత విద్య అందించాలని కేంద్ర ప్రభుత్వం 2009 నుండి అమలులోకి తేవడం జరిగిందని ఈ విద్య హక్కు చట్టాన్ని ప్రతి ప్రైవేటు పాఠశాల బడుగు బలహీన వర్గాల పేద పిల్లలకు ఉచిత విద్యను అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపకులు కట్ల శంకరయ్య దూడపాక దుర్గయ్య అంబేద్కర్ వాదులు ఇమ్మడి వెంకటేశ్వర్లు దూడపాక శ్రీనివాస్ మైనార్టీ సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి సైదుల్ గడ్డం సదయ్య చిలువేరు ఉదయాకర్ ఊరడి మురళి రత్నం రామకృష్ణ శనిగరపు ఆనందం ఎండి లాలు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి కొణిజేటీ రోషయ్య జయంతి వేడుకలు



ములుగు, సూర్యప్రతినిధి జులై 4 (మేజర్ న్యూస్): జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మాత్యులు కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి హాజరై రోశయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సుదీర్ఘకాలం ప్రజాసేవలో ఉంటూ ప్రజలకు సేవ చేసిన రోశయ్య జీవితం అందరికీ స్పూర్తిదాయకంగా నిలుస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ ఎస్పీ సదానందం, ఎస్ బి ఇన్స్పెక్టర్ శంకర్, డిపిఓ సూప రింటెండెంట్ శ్రీనివాస్, ఆర్ఐ లు స్వామి, సంతోష్, సిబ్బంది పాల్గొన్నారు.

## సభకు తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు



గీసుగొండ జూలై 04 మేజర్ న్యూస్ (సూర్య)పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు15,16,17వ డివిజన్లకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు డివిజన్ అధ్యక్షుల ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరుగుతూన్న ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభకు బయలుదేరారు.ఈ సందర్భంగా 16వ డివిజన్ అధ్యక్షులు దుపాకి సంతోష్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు గ్రామస్థాయి నుంచి పార్టీని పటిష్ఠం చేయడానికి అవసరమైన చర్యలపై సభలో దిశా నిర్దేశం చేయనున్నట్లు తెలిపారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేసేందుకు కృషి చేయాలన్నారు.కార్యక్రమంలో 17 విజన్ అధ్యక్షులు పసునూరి వేణుగోపాల్ (సాల్మన్ ),15వ డివిజన్ నాయకులు ల్యాదేలా సంపత్, వల్లెం సుధాకర్,వివిధ గ్రామాల అధ్యక్షులు మొహమ్మద్ జానీ ఆఫ్రిన్, దాసారపు సారయ్య షేకు హుజూర్, జన్ను రాజు, బాబు, రుద్రారపు సదా, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సింగారపు రాజేష్ పరకాల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వల్లెం సాయికుమార్ రాకేష్ రాజు వినయ్,కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.

# పిల్లలకు పరిశుభ్రత ఆరోగ్యం పట్ల అవగాహన

వెంకటాపురంనూగూరు జులై 4 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో కస్తూర్బా బాలికల స్కూల్ లో ఉన్న ఆడ పిల్లలకు పరిశుభ్రత మరియు ఆరోగ్యం పట్ల జాగ్రత్తల గురించి అవగాహన సదస్సు కాఫెడ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ జ్యోతి పిహెచ్ఎన్ యాకమ్మ , ఏఎన్ఎం లు ఆశా వర్కర్లు పాల్గొన్నారు. డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ ఆడపిల్లలు నెలసరిలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని పరిశుభ్రంగా ఉండాలని మంచి ఆహారాన్ని తీసుకోవాలని తెలియజేశారు . హాస్టల్లో ఉన్నప్పుడు పరిశుభ్రమైన బట్టలు వేసుకోవాలని మీ చుట్టూ ఉన్న పరిసరాలని పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని పరిశుభ్రంగా ఉంటే ఎటువంటి అనారోగ్యాలు రావు ఆరోగ్యంగా ఉంటారు అని తెలియజేయడం జరిగింది. ఆడపిల్లలు 21 . సంవత్సరాలు దాటాకే పెళ్లి చేసుకోవాలని తెలియజేశారు. 21 సంవత్సరాలు నిండకుండా పెళ్లి చేసుకుంటే ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలియచేశారు. మంచిగా చదువుకుని ఉద్యోగం చేసి మీ కుటుంబానికి ఆర్థికంగా అభివృద్ధి చేసుకోండి అని తెలియ చేశారు. ఈ కార్యక్రమానికి కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ నుంచి వెంకటాపురం కోఆర్డినేటర్ హనుమంతు




వాజేడు మండల కోఆర్డినేటర్ కామేష్ యనిమేటర్స్ భాస్కర్,ప్రశాంత్, నరేష్,ఉష ,పద్మ ఇందిరా పాల్గొన్నారు.






# ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు



జఫర్ గడ్ జులై 04 మేజర్ న్యూస్ సూర్య: శుక్రవారం మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య 79 వర్ధంతి వేడుకలు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య, మండల నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సోమయ్య మాట్లాడుతూ కొమురయ్య కేవలం 19 ఏళ్ల వయసులోనే తన ప్రాణాలను అర్పించాడు. ఈ రోజున్న యువత సామాజిక మార్పు కోసం, అన్యాయాలకు వ్యతిరేకంగా గొంతెత్తాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. పాలక వర్గాలు యువతను డ్రగ్స్, మద్యం, అశ్లీలత వంటి పెడ మార్గం వైపు ద మళ్ళిస్తున్నారు, నిర్వీర్యం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కొమురయ్య ధైర్యం, యువతకు తమ శక్తిని, బాధ్యతను గుర్తుచేస్తుంది. దారి చూపుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శినక్క యాకయ్య, మండల నాయకులు ఎండి షబానా, శంసుద్దీన్, సోమన్న, తాటికాయల బుచ్చన్న, పెంటయ్య, మేరీల, మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా 5వ మహాసభలను జయప్రదం చేయాలి

గణపురం రూరల్ జులై 04 మేజర్ న్యూస్ సూర్య: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 5వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని గణపురం మండల కేంద్రంలో సిపిఐ నాయకులు గోడ పత్రికలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుసోతుకు ప్రవీణ్ కుమార్,క్యాతరాజు సతీష్ లు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ 99 వసంతాలను పూర్తి చేసుకున్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా మహాసభలను ఈ నెల జులై 13, 14న రేగొండ ఎస్ ఎల్ ఎన్ గార్డెన్ లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ జిల్లా మహాసభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాస్ రావు ముఖ్యఅతిథిలు గా హాజరవుతున్నారని తెలిపారు. మహాసభలో జిల్లా సమగ్ర అభివృద్ధికై చర్చించి భవిష్యత్ కార్యక్రమం రూపొందించుకోవడం జరుగుతుందని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన పెద్ద ఎత్తున చర్చ జరిపి తీర్మానాలు ప్రవేశపెట్టి ఆందోళన పోరాటాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. సిపిఐ 5వ జిల్లా మహాసభలను ప్రజలు, మేధావులు, కార్మికులు,




యువకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బొల్లం భాస్కర్, మండల సహాయ కార్యదర్శులు ఇంజ పెల్లి శంకర్,దొగ్గేలా సుధాకర్, గనగళ్ళ జోగేశ్వరరావు, నేరెళ్ల జోసెఫ్, ఎండి అజ్మద్,సంతోష్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలకు డీఈఓ వత్తాసు

**టీసీ లేకుండా విద్యార్థులకు అడ్మిషన్ ఇవ్వదు అంటున్న డీఈఓ**

**8వ తరగతి వరకు టీసీ లేకున్నా**

**విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ ఇవ్వాలి**

**విద్యాహక్కు చట్టం పై ప్రశ్నించినందుకు ఉపాధ్యాయులకు బెదిరింపులు**

**వరంగల్ డీఈవో పై చర్యలు తీసుకోవాలి**

**ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ**

వరంగల్ జూలై 04 మేజర్ న్యూస్ (సూర్య) : ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య పెంచడానికి ఓవైపు ప్రభుత్వం కృషి చేస్తుంటే వరంగల్ డి.ఈ.ఓ అందుకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నట్లు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆరోపిస్తుంది.ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు తాటికాయల కుమార్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలో చేరే విద్యార్థులకు తప్పనిసరిగా టిసి ఉండాలన్న నిబంధనలతో పాఠశాలలో విద్యార్థులు చేరలేకపోతున్నారని ఆయన అన్నారు.జూమ్ మీటింగ్ పెట్టి ఉపాధ్యాయులను వరంగల్ డీఈవో బెదిరిస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచడానికి బడిబాట కార్యక్రమం చేపట్టి విద్యార్థులను చేరిపిస్తున్నట్లు తెలిపారు.విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం 8వ తరగతి వరకు బదిలీ సర్టిఫికెట్ తో సంబంధం లేకుండా నేరుగా ప్రవేశం పొందవచ్చని,టీ సి లేకుండా అడ్మిషన్ ఇవ్వద్దని డీఈఓ ఆదేశాలు ఇవ్వడం సరైంది కాదన్నారు. విద్యార్థిని పాత పాఠశాల నుండి కొత్తగా చేరిన పాఠశాల యుడైస్లోకి మార్చవలసిన బాధ్యత మండల విద్యాశాఖ అధికారుల అనుమతితో ఎమ్ ఐ ఎస్ లు చేస్తారని,వరంగల్ జిల్లా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం ప్రాతినిధ్యం కు వెంటనే స్పందించిన డీఈఓ వరంగల్ ప్రైవేటు పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలో చేరిన విద్యార్థుల సమాచారాన్ని ఎం ఈ ఓ ల నుండి కోరడమే కాకుండా ప్రత్యేకంగా జిల్లాలోని హెడ్మాస్టర్లతో జూమ్ సమావేశాన్ని ఏర్పాటు చేసి టి. సి లేకుండా అడ్మిషన్స్ తీసుకోకూడదని,వారికి




పుస్తకాలు,నోట్ బుక్స్,యూనిఫారమ్స్ ఇవ్వకూడదని,మధ్యాహ్న భోజనం పెట్టరాదని ఆదేశాలు జారీచేశారని తెలిపారు.విద్యా హక్కు చట్టం ప్రకారం ఎనిమిదో తరగతి వరకు టి.సి అవసరం లేదని ప్రశ్నించిన ఉపాధ్యాయులను బెదిరించడమే కాకుండా ప్రైవేట్ పాఠశాలలు కూడా బతకాలి కదా అని గబాఇంచినట్లు తెలిపారు.విద్యాహక్కు చట్టాన్ని అమలుపరిచి,ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన వరంగల్ డీఈఓ ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యం అయ్యే విధంగా వ్యవహరిస్తూ,ప్రైవేట్ పాఠశాలలకు కొమ్ముకాయడాన్ని వరంగల్ జిల్లా శాఖ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.ప్రైవేటు పాఠశాలకు కొమ్ము కాస్తున్న డీఈఓ పై చర్యలు తీసుకోవాల్సిందిగా టీ ఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు తాటికాయల కుమార్, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఊటుకూరి అశోక్, డి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల గోవిందరావు,యుటిఎఫ్ జిల్లాప్రధాన కార్యదర్శి సి సుజన్ ప్రసాద్ రావు,టి పి టి ఎఫ్ జిల్లాప్రధాన కార్యదర్శి ఈ.వీరస్వామి,డి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.యాకయ్య తదితరులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# కేటిపిపి లో రక్షణ చర్యలు చేపట్టిన అధికారులు

**కొంపల్లి వైపు ప్రహరీ వెంట చెట్ల తొలగింపు**

**ప్రహరీ దాటి రాకుండా రక్షణ ఏర్పాట్లు**

**రాత్రివేళ ప్రత్యేక పెట్రోలింగ్**

**నిరంతర పర్యవేక్షణకు సీసీ కెమెరాల ఏర్పాటు**

**ఇంజనీర్ల వినతితో స్పందించిన చీఫ్ ఇంజనీర్ ప్రకాష్**

**యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్న పనులు**

గణపురం జులై 04 మేజర్ న్యూస్ సూర్య: చెల్పూర్ కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం కెటిపిపి లో అధికారులు రక్షణ చర్యలకు శ్రీకారం చుట్టారు. గత నెల 30న 8 మంది ఏ డి ఈ స్థాయి అధికారుల ఇళ్లలో చోరీ జరిగిన విషయం తెలిసిందే దీంతో ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు సంయుక్తంగా చీఫ్ ఇంజనీర్ ప్రకాష్ కు రక్షణ చర్యలపై వినతి పత్రం అందజేశారు. ఇంజనీర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు గత మూడు రోజులుగా యుద్ధ ప్రాతిపదికన రక్షణ చర్యలు ప్రారంభమయ్యాయి. కొంపెల్లి వైపు ప్రహరీ గోడ వెంట చెట్లను తొలగిస్తున్నారు. అదేవిధంగా ప్రహరీ ఎత్తు పెంచడంతోపాటు గోడ దూకి రాకుండా ప్రహరీ పై భాగంలో గ్లాసు ముక్కలను ఏర్పాటు చేస్తున్నారు. అదేవిధంగా కొంపల్లి ప్రహరి వైపు



ప్రత్యేకంగా రాత్రివేళ పెట్రోలింగ్ ఏర్పాటు చేయడంతో పాటు విద్యుత్తులైట్లను అమర్చనున్నారు. నిరంతరం సీసీ కెమెరాలు పర్యవేక్షణలో ఉండే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. కాలనీ లోపల అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే భద్రతా విభాగం (మొబైల్ నెం: 9493123201) తెలియజేయాలని అధికారులు సూచించారు. ఇంజనీర్ల వినతి మేరకు చీఫ్ ఇంజనీర్ వెంటనే ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఇంజనీర్స్ అసోసియేషన్ నేతలు హర్షం వ్యక్తం చేశారు.





# భూగర్భ జలాలను పెంపొందించాలి

**ప్రతి నీటి బొట్టును కాపాడుకుందాం**

**ఇంకుడు గుంత ఆవశ్యకతను తెలియజేయండి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



జనగామ సూర్య ప్రతినిధి, జూలై 04, మేజర్ న్యూస్ సూర్య: నీటిని వృధాగా పోనివ్వకుండా ప్రతీ నీటి బొట్టు ను కాపాడుకుంటే భవిష్యత్తులో తాగు, సాగు కొరత ఉండదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు . మన జిల్లా మననీరులో భాగంగా తక్కువ ఖర్చుతో ఇంకుడు గుంతల నిర్మాణం ప్రగతి పైన శుక్రవారం సాయంత్రం క్యాంప్ కార్యాలయం నుండి గూగుల్ మీట్ ద్వారా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్≠ రివ్యూ చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు మండలాల వారీగా జరిగిన ఇంకుడు గుంత నిర్మాణం ప్రగతి వివరాలను అడిగి తెలుసు కున్నారు.ప్రతి గ్రామ, మండల జిల్లా కార్యాలయంలో తప్పని సరిగా ఇంకుడు గుంత నిర్మాణం పూర్తి కావాలన్నారు. తాగు, సాగు నీరుకు ఇబ్బంది కలగకుండా ఉండాలంటే భూగర్భ జలాలను సంరక్షించుకోవడం తప్పనిసరి అన్నారు వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో వర్షపు నీరు వృధాగా పోకుండా ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత నిర్మాణం ఉండే విధంగా చూడాలని అన్నారు. స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు రావాలని, తక్కువ ఖర్చుతో ఇంకుడు గుంత నిర్మాణ తీరు పైన వారికి అధికారులు అవగాహన కల్పించాలన్నారుప్రతి రోజు సాధించిన ప్రగతిని సోక్ పిట్ ఫోటో లను గూగుల్ షీట్ లో అప్ లోడ్ చేయాలని తెలిపారు.శాఖల వారీగా లక్ష్యాలను నిర్ధేశిస్తూ సాధ్యమైనన్ని సోక్ పిట్ నిర్మాణాలు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు పాఠశాలలో శ్రమదానం చేపడుతూ సోక్ పిట్ నిర్మాణాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఇండ్ల స్థలాలలో, ఖాళీ ప్రదేశాలలో నీరు నిల్వ ఉండకుండా సోకు పిట్ల నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలన్నారు.వాటర్ హెడ్ ట్యాంక్ ల వద్ద తప్పనిసరిగా నిర్మాణాలు ఉండాలని పేర్కొన్నారు. సోక్ పిట్ల ఆవశ్యకతను ప్లెక్సీల రూపంలో ప్రదర్శింప చేయాలన్నారు. వన మహోత్సవం పై గ్రామాలలో ర్యాలీలు నిర్వహించాలన్నారు. మొక్క లేని ఇల్లు ఉండరాదని పేర్కొన్నారు. మొక్కలను విరివిగా నాటించాలని తెలిపారు. ప్రతిరోజు పూర్తయిన సోకు పెట్ నిర్మాణాలను గూగుల్ షీట్లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు

# ఘనంగా దొడ్డి కొమురయ్య 79 వర్ధంతి



తొర్రూర్ జూలై 4 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమం బస్టాండ్ సమీపంలో సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో నివాళులర్పించడం జరిగింది. శుక్రవారం ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు హోమ బిక్షపతి, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్ లు మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు భూమికోసం భుక్తి కోసం దున్నేవాడికే భూమి అని నినాదంతో నాటి రామచంద్ర రెడ్డి అరాచక సైన్యమైనటువంటి రజాకారులను ఎదిరించిన దొడ్డి కొమురయ్యను ఎట్లనైన చంపాలని ఈ ఒక్కని చంపితే పోరాటం చేయడానికి ముందు ఎవరు రారా అని దొడ్డి కొమురయ్యను రజాకారులు చుట్టుముట్టి తుపాకులతో కాల్చి చంపారు కానీ ఆ ఒక్కరితో ఆగకుండా సాయుధ పోరాటంలో వందనాలు మంది ప్రజలు పాల్గొని తెలంగాణ సాయుధ పోరాటంలో కీలకంగా మారి రామచంద్ర రెడ్డి రజాకారులపై ఎదురుదాడికి దిగి రజాకారులను తరిమికొట్టి తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించారు దున్నేవాడికే భూమి అనే నినాదంతో దొడ్డు కొమురయ్య వారసత్వాన్ని ఉనికిపుచ్చారు సహాయ కార్యదర్శి, గణపురం లక్ష్మణ్, పెరబోయిన కిరణ్ కుమార్, తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి కోటగిరి యకాంతం, డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య, ముదురబోయిన వెంకన్న ,రమేష్ యాకయ్య, పాల్గొన్నారు.

# రైతులకు ఎరువులు సకాలంలో అందేలా చర్యలు




## వినతులను సకాలంలో పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### ఆర్ టి ఐ యాక్ట్, ప్రజావాణి దరఖాస్తుల పరిష్కరణ పై అధికారులతో సమీక్షించిన కలెక్టర్



వరంగల్, జూలై 04, మేజర్ న్యూస్ సూర్య: వివిధ సమస్యలపై ప్రజలు సమర్పించిన వినతులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో ఆర్ టి ఐ యాక్ట్, ప్రజావాణి దరఖాస్తుల పరిష్కరణ పురోగతి, శాఖల వారిగా కార్యాచరణ ప్రణాళిక పై సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్టీ ఐ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, చట్టం అమలు, ఎదురయ్యే సవాళ్లు చట్టాన్ని సమర్థవంతంగా ఉపయోగించడం వంటి అంశాలపై కలెక్టర్ అధికారులకు కూలంకషంగా వివరించారు. పౌరులు కోరిన సమాచారాన్ని సకాలంలో సరైన రూపంలో అందించాలని తెలిపారు. ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకత జవాబుదా రీతనం పెంచడానికి ఆర్టీ ఐ చట్టం అమలు చేయడం జరుగుతున్నదని అన్నారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కార పురోగతిని సమీక్షిస్తూ ప్రతివారం స్వీకరించిన సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఆ వారంలోనే ఖచ్చితంగా పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు వారి శాఖల ద్వారా అమలు చేసే కార్యాచరణ ప్రణాళిక వెంటనే సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు షాక్ తో పాడిగేదే మృతి



స్టేషన్ ఘనపూర్ (చిల్పూర్),జులై04 ,మేజర్ న్యూస్ (సూర్య): జనగామ జిల్లా చిల్పూర్ మండలం రాజవరం గ్రామ పరిధిలోని సీత తండాకు చెందిన భూక్య విజయ్ నాయక్ అనే రైతు పాడి గేదె తన వ్యవసాయ భావి వద్ద శుక్రవారం కరెంట్ షాక్ తో మృతి చెందింది. తన జీవనాధారమైనటు వంటి దాదాపు లక్ష రూపాయల విలువచేసే పాడి గేదె మృతి చెందిందని బాధితుడు వాపోయాడు.సంబందిత అధికారులు, ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### ప్రతి సోమవారం అన్ని మండలాలలో ఏరువాక

### - పంటల ఆరోగ్యం వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించాలి



వరంగల్, జూలై 04, మేజర్ న్యూస్ సూర్య: రైతులకు ఎరువులు సకాలంలో అందేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లో కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులతో వానకాలం 2025 సీజన్లో యూరియా సరఫరా పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామాలకు ప్రణాళిక బద్ధంగా, వివిధ పంట దశల ఆధారంగా రైతులకు సరిపడా యూరియా మరియు ఎరువులు ప్రభుత్వం నుండి అందజేయ బడుతోందని అన్నారు. దీని దృష్ట్యా రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ఆ తర్వాత వారి యొక్క పంట దశలను బట్టి వ్యవసాయ విశ్వవిద్యాలయ సిఫార్సుల మేరకు మాత్రమే రైతులు యూరియాను కొనుగోలు చేయాలన్నారు. అనవసరంగా, ఎక్కువగా ఇళ్లల్లో నిల్వ చేసుకోరాదని తెలిపారు. నత్రజని ఎక్కువగా ఆవిరయ్యే గుణం కలిగి ఉంటుందని, పోషక విలువలు వృధా అయ్యి నష్టం వాటిల్లుతుందని తెలిపారు. రైతులు నిల్వలు చేసుకోరాదని సూచించారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాలను, ఎరువుల విక్రయ కేంద్రాలకు మ్యాపింగ్ చేయాలని, వ్యవసాయ సిబ్బందిని ఆదేశించినారు. ఎరువుల విక్రయ కేంద్రాల నిర్వహకులు ప్రతిరోజు సమయపాలన పాటించి,వచ్చిన ఎరువులను క్రమ పద్ధతిలో రైతులకు అందించాలని తెలిపారు. వరంగల్ జిల్లాలో ప్రతి సోమవారం అన్ని మండలాలలో 'ఏరువాక - పంటల ఆరోగ్యం' అనేటువంటి వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించినారు. సమావేశంలో డి ఆర్ ఓ విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, వ్యవసాయ సహాయ సంచాలకులు దామోదర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి



### జిల్లాలో వరదల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

### ప్రజలకు ఎలాంటి ప్రాణహాని జరగకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జులై 04 మేజర్ న్యూస్:జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లాలో వరదల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు ఎలాంటి ప్రాణహాని జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు.శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో వరద సహాయక చర్యలపై రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, వైద్య, పశు సంవర్ధక, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్, మున్సిపల్, విద్యా, అగ్నిమాపక శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాలు,వరదలు ఎపుడు సంభవిస్తాయో తెలియదని యంత్రాంగం పూర్తిగా సన్నద్ధంగా ఉండాలని సూచించారు. గ్రామాలు, మండలాల వారిగా వరద సహాయక చర్యలపై కార్యా చరణ ప్రణాళికలు తయారు చేయాలని తెలిపారు. ముంపు గ్రామాలు, పునరావాస కేంద్రాల ఏర్పాటుపై తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. ప్రతి మండలానికి ఫ్లడ్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రాల ఏర్పాటులో ప్రాధాన్యతగా ఫంక్షన్ హాళ్లు, రైతు వేదికలు, అవసరమైతే పాఠశాలలను ఉపయోగించాలని సూచించారు. ఇరిగేషన్ అధికారులు చెరువుల పటిష్టతను పరిశీలించి, అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని, చెరువు కట్టల వద్ద ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. 2022-23 వరద అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ప్రజల రక్షణకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వరద నీరు రహదారులపై చేరిన సందర్భాలలో బారికేడింగ్ ఏర్పాటు చేసి, ప్రజల రాకపోకలను నియంత్రించాలని, తగు జాగ్రత్తలతో అత్యవసర సేవలు మినహా ప్రయాణాలు నిలిపివేయాలని సూచించారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రసవ సమయం దగ్గరలో ఉన్న గర్భిణీ మహిళలను గుర్తించి ఆసుపత్రులకు తరలించి వైద్య సేవలు అందించాలని వైద్యశాఖ అధికారులకు సూచించారు. అత్యవసర వైద్య సేవలకు. మందులు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. అవసరమైన ఔషధాలు, అంబులెన్సులు సిద్ధంగా ఉంచాలని స్పష్టం చేశారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పని చేసి ప్రజల రక్షణకు పూర్తి స్థాయిలో కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలతో పాటు పశువుల రక్షణ కూడా చాలా ముఖ్యమని, వరదల సమయంలో లోతట్టు ప్రాంతాల నుండి ఎత్తయిన ప్రదేశాలకు తరలించి రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షాలు, వరదలు వచ్చినపుడు విద్యుత్తు ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఆశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డిఓ రవి, డిఎస్పీ అవిరినేని సంపత్ రావు, రెవెన్యూ, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, విద్యా, పంచాయతి రాజ్, విద్యా, వైద్య, డిఆర్డీఓ, అగ్నిమాపక శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్ ఏరియాలో భూ వివాదాలలో ఆదివాసీ రైతుల పైన కేసులు నమోదు చేయకండి

## ఎస్ఐ కొప్పుల తిరుపతి రావు కు డీజీపి సర్కులర్ తో పాటు వినతిపత్రం అందించిన ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి

## కోనేరు రంగారావు సిఫారసులను అమలు చేయాలి




వెంకటాపురంనూగూరు జులై 4 సూర్య మేజర్ న్యూస్: షెడ్యూల్ ఏరియాలోని భూ వివాదాల్లో ఆదివాసీల పైన పోలీస్ కేసులు పెట్టొద్దని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతి రావు ను తన కార్యాలయంలో కలిసి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. కోనేరు రంగారావు సిఫారసుల ప్రకారం డీజీపి కార్యాలయం విడుదల చేసిన కాపీ కూడా మెమోరాండం కు జత చేయడం జరిగిందని నర్సింహా మూర్తి అన్నారు. షెడ్యూల్ ఏరియాలో 1/70, పేసా వంటి రాజ్యాంగ బద్ధమైన చట్టాలు అమల్లో ఉన్నాయని తెలిపారు. తప్పుడు పత్రాలు సృష్టించి అక్రమంగా పట్టాలు చేసుకొని కొంతమంది గిరిజనేతరులు అమాయకులు అయిన ఆదివాసీల భూములను కాజేయాలనీ ప్రయత్నిస్తున్నట్లు వివరించారు. గిరిజనేతరులు పట్టాలు కలిగి ఉన్నంత మాత్రాన వారికీ హక్కులు లభించవని, అవి చట్ట పరిధిలో ఉన్నాయా లేవా అనేది స్పెసల్ డిప్యూటీ కలెక్టర్ కోర్టు నిర్ణయిస్తుందని మెమోరాండం లో పేర్కొన్నట్లు తెలియజేసారు. రాజకీయ, ఆర్ధిక బలం కలిగిన వలస



గిరిజనేతరులు విద్యలేని అమాయక ఆదివాసీల పైన తప్పుడు కేసులు పెట్టి పోలీస్ లను సైతం తప్పు త్రోవ పట్టించాలని చూస్తున్నట్లు ఎస్సై కొప్పుల తిరుపతి రావు దృష్టికి తీసుకెళ్లారు. గిర్గ్లాని, కోనేరు రంగారావు రికమెండేషన్స్ ప్రకారం 8.70 వేల ఎకరాల గిరిజనుల సాగు భూమి అన్యాక్రాంతం అయినట్టు కమిషన్ నివేదిక ఇచ్చిందని అన్నారు. సివిల్ వివాదాల్లో ఆదివాసీల పైన ఎలాంటి కేసులు పెట్టరాదని ఎస్సై కొప్పుల తిరుతి రావు ని కోరినట్టు తెలిపారు. భూ వివాదాలల్లో ట్రెస్ పాస్ కేసులు కూడా గిరిజనుల పైన పెట్టకూడదు అని భద్రాచలం ఐటీడీ ఏ ప్రాజెక్ట్ అధికారి విపి గౌతమ్ ఐ ఏ ఎస్ ప్రత్యేక సర్క్యులర్ జారీ చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎస్పీ కార్యాలయాలనికి పంపినట్టు తెలిపారు. ఏవైనా సివిల్ వివాదాలు వస్తే మండల మెజిస్ట్రేట్ దెగ్గరకు వెళ్లాలని ప్రజలకు చూసించాలని నర్సింహా మూర్తి కోరినారు. అనంతరం ఆయన వెంకటాపురం ప్రభుత్వ విశ్రాంతి భవనం యందు రైతుల తో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ అంకన్న గూడెం ఆదివాసీ రైతుల పైన ప్రతిసారి వలస గిరిజనేతరుడు తప్పుడు కేసులు పెట్టి వేడిస్తున్నాడని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఏనాడైనా పార, పలుగు పట్టి పని చేయని వలస గిరిజనేతరుడు పదుల సంఖ్యలో ప్రభుత్వ భూములను కాజేసినట్టు ఆదివాసీలు ఆరోపిస్తున్నారని అన్నారు. రెవిన్యూ అధికారులు చట్ట విరుద్ధంగా వలస గిరిజనేతరులకు పట్టాలు చేస్తూ ఉన్నారని మండిపడ్డారు. గిరిజన గిరిజనేతరుల మధ్య ఉత్పన్నం అయ్యే భూ సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించాలని తహసీల్దార్ వేణుగోపాల్ ని కోరినారు. కార్యక్రమం లో ఏ ఎన్ ఎస్ జిల్లా అధ్యక్షులు కుంజ మహేష్, అంకన్న గూడెం రైతులు మిడెం లక్ష్మయ్య, బొగ్గుల సురేష్ పాల్గొన్నారు.



## ఘనంగా ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదిన వేడుకలు



వర్ధన్నపేట జూలై 4 మేజర్ న్యూస్ సూర్య: మాజీ మంత్రివర్యులు వర్ధన్న పేట అభివృద్ధి ప్రదాత ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ వర్ధన్నపేట మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో కేక్ కట్ చేసి , బాణాసంచాలు కాల్చారు. అనంతరం వర్ధన్నపేట ప్రభుత్వ దవాఖానలో రోగులకు పళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తూళ్ళ కుమారస్వామి, పట్టణ అధ్యక్షులు గోధుమల మధు, ఎన్నికల ఇంచార్జ్ చింతల.యాదగిరి, మాజీ ఎంపీపీ అప్పారావు, జెడ్పిటిసి మార్గం బిక్షపతి,మాజీ ఆత్మ చైర్మన్ గోపాల్రావు, మాజీ మార్కెట్ చైర్మన్.సంపత్ రెడ్డి వివిధ గ్రామాల ఇన్చార్యులు దుగ్యాల.మాధవ రావు, ఎరుగొండ.వేణుగోపాలరావు,పెంచాల కుమార స్వామి,సిల్వర్ కుమార స్వామి,మాజీ సర్పంచులు సుంకరి.సాంబయ్య, కర్ర.వెంకటరెడ్డి, పిట్టల రాజు,మాజీ ప్రధాన పట్టణ ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీను, కొండేటిసంపత్, బొచ్చు జ్యోతి యాదగిరి,తిరుప సురేష్,ఎండి రహీం, మర్త. సారంగపాణి, జగిల్ల వీరాస్వామి, కంకర్ల.మహేష్ ,బాచాల. సాయన్న, బొడ్డు పెల్లి. శ్రీకాంత్, సత్తుపల్లి. ఎల్లయ్య,యాకంబ్ర చారి, పాల్గొన్నారు.

## రాజేంద్రపాల్ గౌతమ్ కు స్వాగతం పలికిన చేపూరి చిరంజీవి



స్టేషన్ ఘనపూర్, జులై04,మేజర్ న్యూస్(సూర్య):ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ ఛైర్మన్ గా ఎన్నికయ్యి మొదటి సారి తెలంగాణకు వస్తున్న రాజేంద్రపాల్ గౌతమ్ ను హైదరాబాద్ లోని రాజీవ్ గాంధీ విమానాశ్రయంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మెన్ ఎం.ప్రీతంతో పాటుఎస్సీ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ చేపూరి చిరంజీవి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాకప్పి శుభాకాంక్షలు తెలియజేసి స్వాగతం పలికారు.

# బహిరంగ సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు




మల్హార్, జూలై 04 మేజర్ న్యూస్ సూర్య : గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో సామాజిక న్యాయ సమర భేరి' సభకు ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రదాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు ల ఆదేశాల మేరకు మండలంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శుక్రవారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఈ బహిరంగ సభలో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హాజరై పార్టీ బలోపేతం, పార్టీ నిర్మాణం కోసం నాయకులకు, కార్యకర్తలకు దిశ నిర్ధేశం చేయనున్నట్లు తెలిపారు. తరలి వెళ్లిన వారిలో పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బడితెల రాజయ్య, మాజీ ఎంపిపిలు చింతలపల్లి మలహాల్ రావు, ఇస్నపు రవి, ఫాక్స్ డైరెక్టర్లు వొన్న తిరుపతి రావు, సంగెం రమేష్, సర్వానాయక్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దండు రమేష్, సబ్ డివిజన్ యూత్ కార్యదర్శి మండల రాహుల్, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి లాకావత్ సవెందర్, మాజీ జడ్పీటీసీ కొండ రాజమ్మ, మాజీ సర్పంచులు, గ్రామశాఖ అధ్యక్షులు ముఖ్య నాయకులు ఉన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికలలో బిఆర్ఎస్ జండా ఎగరవేయాలి



### వర్ధన్నపేట ఎన్నికల ఇన్చార్జ్ చింతల యాదగిరి

వర్ధన్నపేట జులై 4 మేజర్ న్యూస్ సూర్య: స్థానిక సంస్థల ఎన్నికలలో టిఆర్ఎస్ జండా ఎగరవేయడానికి కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలని వర్ధన్నపేట ఎన్నికల ఇంచార్జ్ చింతల యాదగిరి, మండల పార్టీ అధ్యక్షుడు తుల కుమారస్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని,ఇల్లంద ఎంపిటిసిల పరిధిలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాలలో గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సుమారు రెండు సంవత్సరాలైనా ఎలాంటి అభివృద్ధి చేయలేదని గ్రామాల్లో బి ఆర్ ఎస్, కేసీఆర్ చేసిన అభివృద్ధి మాత్రమే కనబడుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చలేక ముఖ్యమంత్రి దిగజారుడు మాటలు మాట్లాడుతున్నాడనీ పరిపాలన చేతగాక ప్రతిపక్షల పై చౌకబార్ మాటలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం పరువు తీస్తున్నాడు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అన్నమనేని.అప్పారావు,మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి, మాజీ ఆత్మ చైర్మన్ గుజ్జ.గోపాల్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ గుజ్జ సంపత్ రెడ్డి, మాజీ దేవస్థానం చైర్మన్ ఎరుగొండ వేణుగోపాల్ రావు, ఇన్చార్యులు సిల్వర్.కుమారస్వామి, ఎండి.రహీం, కంజర్ల.మహేష్, పెంచాల. కుమారస్వామి, దుగ్యాల.మాధవరావు, కొండేటి.శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షుడు అంబటి.ఏళ్ల స్వామి, మాజీ సర్పంచ్ సుంకరి.సాంబయ్య,మాజీ ఎంపీటీసీ గొడిశాల.శ్రీను,మాజీ మార్కెట్ డైరెక్టరు. బొచ్చు జ్యోతి యాదగిరి, అబర్ల.సాయిలు,ఉపసర్పంచ్ సట్ల.కుమార్,వార్డ్ సభ్యులు పిట్టల.రాజు, పెద్దగోని.కవిరాజు,జోగుల.కుమారస్వామి,మల్లెపాక.రాజు,శ్రీపాద.నాగరాజు,సీనియర్ కార్యకర్తలు బేతి.సాంబయ్,నంపెల్లి.కుమార్,నాంపల్లి ఎల్లయ్య,, యువకులు తదితరు పాల్గొన్నారు.



### రాజీవ్ యువ వికాసం నిధులు విడుదల చేయాలని బీఆర్ఎస్ నాయకుల వినతి



జెడిమల్లంపల్లి, జులై 4 ( మేజర్ న్యూస్ సూర్య) : రాజీవ్ యో వికాస నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం జెడి మల్లంపల్లి మండల ఎంపీడీవో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. రాజీవ్ యువ వికాస్ పథకం లబ్ధిదారులు ఎంపిక కోసం ఎంపీడోలు, సంబంధిత బ్యాంకుల సమన్వయంతో ఇంటర్వ్యూలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేశారని కానీ ఇప్పటివరకు వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయలేదన్నారు. దీనితో నిరుద్యోగ యువత తీవ్ర నిరాశకు గురవుతున్నారు. ఎలాంటి కారణాలు చూపకుండా, ఎంపికైన అభ్యర్థులందరికీ ఒకేసారి నిధులు విడుదల చేయాలని, పథకాన్ని ఎన్నికల వరకు పొడిగించకుండా తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల లబ్ధిదారుల పక్షాన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని టిఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జెడి మల్లంపల్లి మండల టౌన్ ప్రెసిడెంట్ చీదర సంతోష్, యూత్ ప్రెసిడెంట్ మొర్రి రాజు యాదవ్, కుక్కల సంపత్, కట్ల గణపతి, జిల్లా యూత్ వింగ్ నాయకుడు చోటు మొహమ్మద్ పాల్గొన్నారు.

# చుక్క రమేష్ ఆత్మహత్య ముమ్మాటికి ప్రభుత్వ హత్యనే

### చుక్క రమేష్ మరణం పై జ్యూడీషియల్ ఎంక్వైరీకి బిజెపి డిమాండ్

### రమేష్ కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నేతలు

గోవిందరావుపేట, జూలై 4 (మేజర్ న్యూస్ సూర్య): నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు దక్కడం లేదంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన పాపానికి ఆత్మహత్య చేసుకునేలా కాంగ్రెస్ నాయకులు ప్రేరేపించారని, ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యనే అని బిజెపి నాయకులు ఆరోపించారు. శుక్రవారం బలవన్మరణం మరణం పొందిన చుక్క రమేష్ కుటుంబాన్ని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ ప్రతినిధులు మారుతినేని ధర్మారావు, మాజీ ఎమ్మెల్యే



జాతీయ కౌన్సిల్ సభ్యులు అజ్మీర సీతారాం నాయక్ మాజీ పార్లమెంట్ సభ్యులు, పలువురు బిజెపి నేతలు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పేరు మీద కాంగ్రెస్ పార్టీ డబ్బులు వాటాగా పంచుకోవడంలో స్థానిక నాయకులు చేసిన తతంగం రమేష్ ఆత్మహత్యకు కారణమైందని అన్నారు. గ్రామంలో అనర్హులకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి అర్హులకు లబ్ధిదారుల జాబితాలో లేకపోవడం వల్ల అది ప్రశ్నించిన రమేష్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు బెదిరించి, పోలీసులకు తెలియపరిచి తనను మానసికంగా హింసించడం, పోలీసులు తన సెల్లును తీసుకొని పోయి రేపు పొద్దున్నే స్టేషన్కు రావలసిందిగా హెచ్చరించడం వల్లే ఒక యువకుడు బలవన్మరణం చెందినట్టు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక పేదవాడు ప్రశ్నించలేని స్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం అనాగరికంగా అరాచకంగా వ్యవహరించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హత్యగా, ప్రభుత్వ హత్యగా దీన్ని భావించాలని అందుకు రాష్ట్ర ప్రభుత్వం జ్యుడీషియల్ ఎంక్వైరీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రమేష్ కుటుంబానికి చేయూతగా 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. రమేష్ ఆత్మహత్యకు ప్రేరేపితమైన కారణమైన కాంగ్రెస్ నాయకుల పైన కఠినమైన చర్యలు తీసుకొని రమేష్ ఆత్మ శాంతించే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంత జరుగుతున్న జిల్లా కలెక్టర్, ఎస్పి, స్థానిక ఎంపీడీవో గాని తాసిల్దార్ గాని ఆ కుటుంబాన్ని పరామర్శించకపోవడం నీచమైన చర్య అని, గ్రామంలో ఏమి జరిగిందని తెలుసుకోవాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ పైన, అధికారుల పైన ఉందన్నారు. అధికార పార్టీకి వత్తాసు పలకవద్దని, ఒకవేళ వారి ప్రవర్తనలో మార్పు రాకపోతే ఇప్పుడు ఏ ప్రభుత్వ అధికారులు అయితే జైలు పాలై ఊసలు లెక్కబెడుతున్నారో మీకు కూడా అదే గతి జరుగుతుందని హెచ్చరిస్తున్నాం. ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయి కానీ అధికారులు శాశ్వతం ఈ ఆత్మహత్య ప్రభుత్వ హత్యని, ప్రభుత్వం ఇప్పటికైనా ఈ రాష్ట్రంలో కడు నిరుపేదలకే ఇండ్లు కేటాయించాలని, ఈ ఇండ్ల వాటాలో కేంద్ర ప్రభుత్వం నిధులు ఉన్నాయని సంగతి మర్చిపోయి వారి సొంత డబ్బాలు కొట్టుకొని గ్రామాలలో రాజ్యమేలాలని చూస్తున్నారు. ఇది ఎన్ని



రోజులు నిలవదు అని హెచ్చరించడం జరిగింది. గ్రామంలో 71మందికి లబ్ధిదారుల జాబితాలో ఉండి అనర్హుల పేర్లు ఉన్నాయని, వాటి స్థానంలో నిరుపేదలకు ఇవ్వాలని, కలెక్టర్ పూర్తి విచారణ చేసి అర్హులకే ఇండ్లు దక్కే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు సిరికొండ బలరాం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, భూక్య జవహర్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్ర చారి, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కొత్త సురేందర్, తక్కలపల్లి దేవేందర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి, కృష్ణారావు, జిల్లా కార్యదర్శి కొత్త సుధాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మార్గ సతీష్, జిల్లా ఓబిసి ప్రధాన కార్యదర్శి మెరుగు సత్యనారాయణ, కర్ర సాంబశివరెడ్డి, జాడి వెంకట్, పసుల బాబురావు, మెరుగు రమేష్, సొన్నాయిల శ్రీనివాస్, రాజేష్ మీసా రాజు చక్రపాణి రాజమౌళి చాగర్ల సురేష్ బైరా అశోక్ ఏదునూరు రమేష్, నీరటి కుమార్, ఆకుల రవీందర్, వలపదాసు రవిశంకర్, మురళి, మలుసు రెడ్డి, మధు, బైరి అశోక్ స్వామి నాయక్, వంగాల సోమిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# సమ్మెతో కేంద్రానికి గుణపాఠం చెప్పాలి



## నాలుగు లేబర్ కోడలను వెంటనే రద్దు చేయాలి

### కార్మిక సంఘాల జేఏసీ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జులై 04 మేజర్ న్యూస్:ఈనెల 9న జరిగే ఒక్కరోజు టోకెన్ సమ్మెతో కేంద్ర ప్రభుత్వానికి కార్మిక సత్తా చాటి తగిన గుణపాఠం చెప్పాలని సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ నాయకులుకొరిమి రాజ్ కుమార్, పసునూటి రాజేందర్ కంపేటి రాజయ్య,బడి తల సమ్మయ్య అన్నారు. శుక్రవారంభూపాలపల్లి ఏరియా కేటీకే వన్-1 ఇంక్లైన్ గని వద్ద సింగరేణి లో ఫిట్ సెక్రటరీ ఏ సదయ్య అధ్యక్షతన కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ద్వార (గేట్ మీటింగ్) సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పాల్గొని మాట్లాడుతూ..అనేక త్యాగాలతో సాధించిన కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల కుట్రలో భాగంగా 4 కోడ్స్ తీసుకువ చ్చిందని, మోడీ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత, 29 కార్మిక చట్టాలను 4 కార్మిక కోడ్స్గా మార్చి పార్లమెంటులో బిల్లు చేసి ఆమోదించి కార్మిక హక్కులను కాల రాసిందని వారు మండి పడ్డారు. కార్మికులకు నష్టాన్ని చేసే నాలుగు నల్ల కోడ్ లను రద్దు చేయాలని కోరుతూ సింగరేణి హక్కుల రక్షణకై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో ప్రతి ఒక్క కార్మికుడు పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ నాయకులు మోట పలుకుల రమేష్, జోగబుచ్చయ్య, మధుకర్ రెడ్డి, సహాయ కార్యదర్శి జి శ్రీనివాస్, నూకల చంద్రమౌళి, హైమద్ ఖాన్, గూడె ఐలయ్య, దేవ, సదానందం కార్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కొడవటంచ ఆలయంలో వనమహోత్సవం

### మొక్కలు నాటిన ఈవో మహేష్, చైర్మన్ బిక్షపతి

### నేడు స్వామి వారి కళ్యాణ మహోత్సవం



రేగొండ,జూలై 04, మేజర్ న్యూస్ (సూర్య) : మండలంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొడవటంచ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో శుక్రవారం వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. వనమహోత్సవంలో భాగంగా మామిడి, ఉసిరి, రావి, మర్రి, తులసి మొదలగు మొక్కలను పూజార్ల వేద మంత్రాల మధ్యన ఆలయ ఆవరణలో ఈవో మహేష్, చైర్మన్ ముల్కనూరు బిక్షపతి ఆలయ సిబ్బందితో కలిసి నాటారు. ప్రతి ఒక్క మొక్క భారీ వృక్షం అయ్యేలా శ్రద్ధతో కాపాడుకుంటామని అందుకు తగిన ఏర్పాట్లు చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో ఆలయ కార్యనిర్వాహణాధికారి యస్. మహేష్, ఆలయ చైర్మన్ ముల్కనూరి బిక్షపతి, ఆలయ అర్చకులు, ధర్మకర్తలు యం. ఓంకార్, యం. శ్రీధర్, గోరంట్ల శ్రావణ్, కొమురాజు రవి, సుధాకర్, నాగుల సుదర్శన్ ఆలయ డైరెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

### నేడు ఆలయంలో స్వామివారి కళ్యాణం



శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రతి ఏటా మాదిరి గానే లోక కళ్యాణార్థం స్వామి వారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం పర్వదినాన నేడు (శనివారం) ఉదయం 9 గంటల నుంచి శ్రీ సుదర్శన హోమం, 10 గంటల నుంచి 11 గంటల వరకు శ్రీ స్వామివారి అభిషేకం, 11 గంటల నుంచి 12 గంటలకు స్వామివారి కల్యాణం నిర్వహించడం జరుగుతుందని ఈవో మహేష్ తెలిపారు. శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ అనంతరం ఆరగింపు తో ఉత్సవాలు ముగుస్తాయని, ఈ కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఈవో మహేష్ కోరారు.



## ఎరువులు,విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే కేసులు

### వ్యవసాయ కోఆపరేటివ్ సొసైటీలో ఎరువులు తనిఖీ చేసిన కలెక్టర్

సంగెం, జూలై 04 (మేజర్ న్యూస్ సూర్య ) రైతులకు విత్తనాలు ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే డీలర్లపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. శుక్రవారం వరంగల్ జిల్లా సంగెం మండలం గవిచర్ల గ్రామంలోని వ్యవసాయ కోఆపరేటివ్ సొసైటీలో ఎరువుల దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఎరువుల నిలువలు, స్టాకు రిజిస్టర్లు, గోదాం, తూకం యంత్రాలు, రసీదు పుస్తకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వ గుర్తింపు కలిగిన ఎరువులను నిర్దేశించిన ధరలకు మాత్రమే విక్రయించాలని సూచించారు. దుకాణం ముందు స్టాకు నిల్వ, ధరల పట్టిక వివరాలు తప్పనిస రిగా ప్రదర్శించాలని, యూరియా, డీఏపీ, ఇతర ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలని ఆదేశించారు. ఎరువులు, విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులు అవసరం మేరకు యూరియా వాడాలని, అధిక నిల్వలు చేసుకోకూడదని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి యాకయ్య, తహసీల్దార్ రాజ్ కుమార్ మండల అధికారులు పాల్గొన్నారు.



## హైదరాబాద్ సభకు బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు



చెన్నారావుపేట, జులై 4, మేజర్ న్యూస్ సూర్య :హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశానికి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకుచెన్నారావుపేట మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బయలుదేరి వెళ్లారు. మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ వాహనాలకు జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల్లో పార్టీ మెజార్టీ స్థానాలు గెలుచుకునేలా అధిష్టానం చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగానే హైదరాబాదులో భారీ సభ ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ సభలో జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి మంద యాకయ్య, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు సంపత్ రెడ్డి,మండల ఉపాధ్యక్షుడు నన్నే బోయిన రమేష్ యాదవ్,మండల యూత్ అధ్యక్షుడు బండి హరీష్, మహిళ బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి ధోని కమలమ్మ, గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి నర్సయ్య గౌడ్, ననుమాస వీరస్వామి, మాజీ ఉప సర్పంచ్ ననుమాస కరుణాకర్, మాజీ ఎంపీటీసీ ఈర్య నాయక్,మండల నాయకులు చెవ్వావెంకటేశ్వర్లు, భాస్కర్ నాయక్, నాని పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అత్మీయ సమ్మేళనం కు హైదరాబాద్ బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు



నర్సింహులపేట జులై 4 సూర్య మేజర్ న్యూస్. కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం కు హైదరాబాద్ బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు. శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాల నుండి వీధులలో తిరుగుతూ నీదానాలు చేస్తూ చేలో హైదరాబాద్ బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు.అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ముఖ్య కాంగ్రెస్ నాయకులను ఉద్దేశించి హైదరాబాద్ లాల్ బహుదూర్ స్టేడియంలో ముఖ్య నాయకులను కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించనున్నారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రమేష్, మండల నాయకులు వివిధ గ్రామపార్టీ అధ్యక్షులు మాజీప్రజాప్రతినిధులు , మహిళా కాంగ్రెస్,యువజన కాంగ్రెస్ కమిటీ, అన్ని గ్రామాల యువజన కాంగ్రెస్ టీం , సోషల్ మీడియా టీమ్, విద్యార్థి విభాగం సభ్యులు పార్టీ అనుబంధ సంఘాల నేతలు వెళ్లారు.

# జనగామ జిల్లాకు దొడ్డి కొమరయ్య పేరు పెట్టాలి



## దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు

చిట్యాల, జులై 4 మేజర్ న్యూస్: దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి మండల అధ్యక్షులు మర్రి నరేష్ భూపాలపల్లి జిల్లా కమిటీ అధ్యక్షులు చేపూరు ఓదెలు నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య నిజాం నిరంకుశ పాలనపై రజాకారులపై భూమి కోసం భుక్తి కోసం ఎదురోడి పోరాడీ తన ప్రాణాలను అర్పించారని పేర్కొన్నారు. తెలంగాణ యువతకు ఆదర్శప్రాయుడైన ఆయన ఆశయాల కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని అన్నారు. ప్రభుత్వం దొడ్డి కొమురయ్య జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంచు కుమార్, మర్రి వెంకటేష్, బుర్రి రమేష్, ఉమ్మనవేని రాజు, కట్టెకోళ్ల శేషు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెదనాగారం ఉప కేంద్రంలో ఆరోగ్య వైద్య శిబిరం

### సీజన్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి డాక్టర్ కవిత



నర్సింహులపేట జులై 4 సూర్యా మేజర్ న్యూస్. పెద్దన్న గారు ఉప కేంద్రంలో ఆరోగ్య వైద్య శిబిరం. సీజన్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి డాక్టర్ కవిత. శుక్రవారం మండలంలోని పెదనాగారం ఉపకేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దంతాలపల్లి డాక్టర్ కవిత ఆధ్వర్యంలో ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించి 62 మందికి సీజనల్ ఆరోగ్య సమస్యలకు బిపి, షుగర్ పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరము డ్రైడే ఫ్రైడే లో తీసుకోవాల్సిన మెలకువలు ప్రజలకి హెల్త్ ఎడ్యుకేషన్ చేయడం జరిగినది.. ఈ వైద్య శిబిరంలో ఎమ్మెల్ హెచ్ పి రేవతి,హెల్త్ అసిస్టెంట్ చలపతిరావు, సిస్టర్ ఈశ్వరమ్మ, ఆశాలు జ్యోతి,శోభ,సరిత, లక్ష్మి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




### సిపిఎం పార్టీ చిల్పూర్ మండల కార్యదర్శి సాదం రమేష్

స్టేషన్ ఘనపూర్ (చిల్పూర్):జనగామ జిల్లా చిల్పూర్ మండలంలోని కృష్ణాజిగూడెం గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య 79 వర్ధంతి గ్రామ కార్యదర్శి పోలు సంపత్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు .శుక్రవారం జరిగినఈ కార్యక్రమాలో సిపిఎం పార్టీ చిల్పూర్ మండల కార్యదర్శి సాదం రమేష్ పాల్గొని మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరీ విముక్తి కోసం తెలంగాణ రైతంగా సాయుధ పోరాటంలో తొలి అమరుడైన వీరుడు దొడ్డి కొమరయ్య అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం, జనగామ జిల్లా, దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామంలో ఆయన జన్మించారన్నారు. హైదరాబాద్ సంస్థానాధీశుడు ఏడవ నిజాం నవాబు ఉస్మాన్ ఆలీ ఖాన్ నుంచి విముక్తి కోసం సంస్థాన ప్రజలు 1946 నుంచి 1948 మధ్య వీరోచిత పోరాటం చేశారు. దీన్నే తెలంగాణా సాయుధ పోరాటంగా పిలుస్తారు.భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిననూ నిజాం సంస్థానంలోని ప్రజలకు మాత్రం స్వాతంత్ర్యం లేకపోవడాన్ని ఇక్కడి ప్రజలు జీర్ణించుకోలేక పోయారు.అందులో భాగంగా దొడ్డి కొమురయ్య నైజాం నవాబుకు, విసునూరు దొర రామచంద్ర రెడ్డి నిరంకుశ పాలనకు ఎదురు తిరిగాడు.నైజాం అల్లరి మూకలు, విసునూర్ దొర తుపాకి తూటాలకు నేలరాలిన అరుణతార దొడ్డి కొమురయ్య అని పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడైన ఆయన జయంతి (ఏప్రిల్ 3), వర్ధంతి (జూలై 4)లను అధికారికంగా నిర్వహించడానికి తెలంగాణ ప్రభుత్వం 2023 ఏప్రిల్ 2న ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. 2023 ఏప్రిల్ 3న హైదరాబాదులోని రవీంద్ర భారతిలో ఆయన జయంతి వేడుకలు అధికారికంగా ఘనంగా నిర్వహించబడ్డాయి కాని జిల్లా కేంద్రలలో అధికారులు ఆయన వర్ధంతి,జయంతి వేడుకలు ఇంక పూర్తి స్థాయిలో నిర్వహించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జనగామ జిల్లా విప్లవలగడ్డ పోరాటంతో వచ్చిన జిల్లా కాబట్టి జనగామ జిల్లాకు దొడ్డి కొమరయ్య పేరు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గద్ద కుమార్,ఉరడి రవి, పోలు శ్రీనివాస్, సాదం రామరాజు, నారబోయిన బిక్షపతి, ముడిక బీమయ్య,ఊరడి బుచ్చిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతను పాటించాలి: డాక్టర్ శ్రీకాంత్

వెంకటాపూర్(రామప్ప) జులై 4 మేజర్ న్యూస్ సూర్య : పరిసరాల పరిశుభ్రత పాటించాలని డాక్టర్ శ్రీకాంత్ అన్నారు. వెంకటాపూర్ మండలంలోని బూరుగుపెటలో గల ట్రైబల్ వెల్ఫేర్ బాలుర వసతి గృహాన్ని శుక్రవారం డాక్టర్ శ్రీకాంత్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో పాఠశాల ఆవరణ అంతా పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని యాజమాన్యాన్ని కోరారు. అనంతరం వంటశాలను పరిశీలించి వంటకు ఉపయోగించే పాత్రలు,ముడి సరుకులను తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించాలని మురుగునీరు నిలవకుండా చూసుకోవాలని అన్నారు. అనంతరం 40 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేశారు.





విద్యార్థులకు ఏమైనా అనారోగ్య సమస్యలు ఉంటే వెంటనే స్థానిక ఆరోగ్య కార్యకర్తను సంప్రదించాలని పరిస్థితి విషమంగా ఉంటే మండల కేంద్రంలోని ఆసుపత్రికి తీసుకొని రావాలన్నారు.

### నల్లగుంట లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించిన వైద్య సిబ్బంది

మండలంలోని కాలనీలలో వైద్య సిబ్బంది పర్యటించి ఇండ్లలో నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు పారబోయాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీరు నిలవకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నీరు నిలువ ఉండడం వలన దోమలు చేరి మలేరియా డెంగ్యూ వంటి ప్రమాదకరమైన వ్యాధులను వ్యాపింప చేస్తాయని ప్రతి ఒక్కరూ తమ తమ ఇంటి పరిసరాలలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిత ఏం ఎల్ హెచ్ పి నవీన్. ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# సీతారామ ప్రాజెక్టు డిజైన్ మార్చి పాలేరుకు నీరు తరలించడం దుర్మార్గపు చర్య.

### మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య రాష్ట్రానికి గొప్ప సేవలు అందించారు.

### -బయ్యారం తహశీల్దార్ నాగరాజు.



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య జులై 4.ముఖ్యమంత్రి గా,రాష్ట్ర గవర్నర్ గా,ప్రజా ప్రతినిధిగా కొణిజేటి రోశయ్య గొప్ప సేవలు అందించారని బయ్యారం మండల తహశీల్దార్ నాగరాజు అన్నారు.మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు పాల్గొని రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ఇతర రాష్ట్రాలకు గవర్నర్ గా విశిష్టమైన సేవలు అందించారని తెలిపారు. రోశయ్య రాజకీయ జీవితమంతా ప్రజల సంక్షేమం, నిస్వార్థ సేవకే అంకితమైందని ఆయన సేవలను గుర్తు చేశారు. ఆచరణలో సాధారణత, పరిపాలనలో ప్రతిభ ఆయన ప్రత్యేకతని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు,రెవిన్యూ సిబ్బంది రోశయ్య సేవల్ని స్మరించుకున్నారు.

## మానుకోట జిల్లా పోలీస్ లకు 16 పతకాలు..



మహబూబాబాద్ టౌన్ జులై 04 మేజర్ న్యూస్ (సూర్య) భద్రాద్రి జోనల్ పరిధిలో జరిగిన పోలీస్ డ్యూటీమీట్ లోమహబూబాబాబ్ జిల్లాకు 4 బంగారు, 9 రజత, 3 కాంస్య పతకాలు లభించాయి... మొత్తం 16 పతకాలను మహబూబాబాద్ జిల్లా పోలీస్ లుసాధించారు.. బాంబు స్క్వాడ్ విభాగంలో పిసి రామయ్యకు ( గోల్డ్ 01, సిల్వర్01), అశోక్ పిసి(గోల్డ్ 01, సిల్వర్ 01), పిసి వి మహేష్ ( గోల్డ్ 01, సిల్వర్ 01), పిసిఎ మహేష్ (సిల్వర్ 01), పిసి రాములు (గోల్డ్ 01), వీడియో గ్రాఫర్ విభాగంలో పిసి కుషాల్ కుమార్(సిల్వర్ 01), అబ్జర్వేషన్ విభాగంలో పిసి మధు (సిల్వర్ 01), ఫింగర్ ప్రింట్ విభాగంలో ఎస్ఐ ప్రవీణ్కాంస్య 01), పోలీస్ పోర్ట్రైట్విభాగంలో పిసి మధు(సిల్వర్ 01), కంప్యూటర్ అవేర్నెస్ విభాగంలో పిసి సుమన్(సిల్వర్ 01) మొత్తం 16 మెడల్స్ సాధించారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుదీర్ రంనాథ్ కేకన్ ఆదేశానుసరం మహబూబాబాద్ జిల్లా నుండి నోడల్ ఆఫీసిర్ గా డిఎస్పీ శ్రీనివాస్ మరియు వారికీ కోచ్ గా బీడీ టీం పీసీ అంజయ్య టీం సభ్యులకు ప్రోత్సాహన్ని అందించారు.ఈ పతకాలను వరంగల్ పోలీస్ కమీషనరేట్ లోని రాణీ రుద్రమదేవి హాల్ నందు వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్ అందజేశారు..





### -కాంగ్రెస్ ఆరు హామీలు,420 డ్రామాలు..!

### -మాజీ శాసనసభ్యులు భానోత్ హరిప్రియ నాయక్.

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య, జులై 4.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీతారామ ప్రాజెక్టుకు నుండి ఇల్లందు నియోజకవర్గానికి నీరు అందించేందుకు డిపిఆర్ తయారుచేసి 3200 కోట్లు నిధులు కేటాయించి ఉన్నామని దాన్ని పరిగణలోకీ తీసుకోకుండా డిజైన్ మార్చి పాలేరుకు నీరు తరలించడంపై ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై మండిపడ్డారు.శుక్రవారం బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాత గణేష్ ఆద్వర్యంలో బయ్యారం బస్టాండ్ సెంటర్ నుండి నాయకులు,కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి తాహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తుందని గత బిఆర్ఎస్ పాలనలో మండలంలో 600 మందికి ఇండ్ల పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. వీరి పాలనలో నర్సా తండా,తీత్రి తండా గ్రామ ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు అర్హులకు ఇవ్వలేదని అన్నారు.బయ్యారం పెద్ద చెరువు కు దుమ్ముగూడెం ప్రాజెక్టు నుండి నీరు తెస్తామని చోటామోటా నాయకులు ప్రగల్బాలు పలుకుతున్నారని,ఉమ్మడి ఖమ్మం జిల్లా సీతారామ ప్రాజెక్టు మన కళ్ళ ముందు నుండి నీటిని తరలిస్తూ ఇల్లందు నియోజకవర్గాన్ని ఎడారిగా చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని, దీనిపై మాట్లాడవలసిన స్థానిక ఎమ్మెల్యే నోరు మెదపడం లేదని మండిపడ్డారు.మున్నేరు ప్రాజెక్టు డ్యాం కు 160 కోట్లు కెటాయిాంచి నిర్మాణాలు చేయాలని మంత్రి పొంగులేటి నీటిని పాలేరుకు తరలించాలని చూస్తున్నారని, ఇక్కడ రైతులు ఏమైపోయినా పర్వాలేదా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వంలో ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన వారైనా దీనిపై నోరు మెదపడం లేదని,గత డీపిఆర్ కు నిధులు మంజూరు చేయాలని,లేనియెడల దశలవారీగా రైతుల మద్దతు పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని కాంగ్రెస్ నాయకులను నిద్రపోనివ్వమని అన్నారు. మండలంలో 2023 లో 9 కోట్ల నిధులతో పలు పనులకు మంత్రి శంకు స్తాపనలు చేస్తే,నేటి కాంగ్రెస్ చోటా,మోటా నాయకుల తప్పుడు మాటలు విని,మంత్రులు ఒకరి తరువాత ఒకరు ఆవే పనులకు శిలా ఫలకాలు ఆవిష్కరించడం జనం నవ్వ కుంటున్నారని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలు క్షేత్ర స్థాయిలో అమలు కాలేదన్నారు,పంచాయతీ ల పాలన పడకేసిందని అన్నారు.రాబోయే ఎన్నికల్లో గెలుపు కోసం రెండు సార్లు రైతు బంధు ఎగ్గొట్టి మూడోసారి రైతుభరోసా వేశారని ఆరోపించారు.బూటకపు మాటలతో ప్రజలు విసిగిపోయారని రాబోయే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలవడం ఎవరు ఆపలేరని అన్నారు.మండలంలోని ఏజేన్సి గ్రామాలకు బస్ సౌకర్యం గురించి ఎమ్మెల్యే నోరు ఎందుకు మేదపడం లేదని అన్నారు.అనంతరం పలు సమస్యలపై మాజీ జెడ్పీ చైర్ పర్సన్ అంగోత్ బిందు,మాజీ ఎమ్మెల్యే హరిప్రియ తహశీల్దార్ నాగరాజు కు వినతిపత్రం అందించారు.

అనంతరం గంధంపల్లి గ్రామంలో బిగ్ టీవి రిపోర్టర్ నర్సింహారావు పై ఈ మధ్య కాలంలో దాడి జరిగిన విషయం తెలుకొని ఆ కుటుంబాన్ని పరామర్శించి,మనో ధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు, ఎంపిటిసిలు,లక్ష్మణ్ నాయక్,మురళీకృష్ణ, ఐలయ్య,సంపత్ యాదవ్,భద్రయ్య,ఉదయ్,చంద్ర మౌళి, సింగారం శ్రీను, గంగుల సత్యనారాయణ,జెర్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్యకు ఘన నివాళి.



### -జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య.

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య జులై 4.బయ్యారం గాంధీ సెంటర్ లో తెలంగాణ అమరవీరుల స్తూపం దగ్గర తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 79 వ వర్థంతి సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చారిత్రక అవసరమని,నైజాం రజాకార్లు భూస్వాములకు వ్యతిరేకంగా భూమి సమస్యల పరిష్కారం కోసం ప్రజలందరూ ఆయుధాలు చేతబట్టి దళాలుగా ఏర్పడి తిరుగుబాటు చేశారన్నారు. వరంగల్ జిల్లా కడవెండి గ్రామంలో భూస్వామ్య దోపిడీ,కౌలు సమస్య,వెట్టిచాకిరి కి వ్యతిరేకంగా భారీ ఎత్తున జరిగిన ర్యాలీ సందర్భంగా భూస్వాములు ఆ ర్యాలీపై కాల్పులు జరుపగా దొడ్డి కొమరయ్య వీరమరణం చెందాడు.1946నుంచి1951 వరకు కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో రజాకారులకు వ్యతిరేకంగా సాగిందని ఫలితంగా మూడు వేల గ్రామాల విముక్తి జరిగి10 లక్షల ఎకరాల భూమి నీ పేదలకు పంచారన్నారు.ఈ క్రమంలో అనేక ప్రాంతాలలో చాలామంది అమరత్వం పొందారన్నారు.బయ్యారం ప్రాంతంలో బండ్లకుంట గ్రామంలో రజాకారులు,భారత సైన్యం కలిసి దామినేని వెంకటేశ్వరరావు,కంచర బుచ్చిమల్లు,కంబాల చంద్రయ్య,అనేక మందిని కాల్చి చంపారని వారి అమరత్వం వృధా కాదని ఈ నేపథ్యంలో తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన అమరవీరులను త్యాగాలను నెమరు వేసుకుంటూ జరిగేటటువంటి ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కామ్రేడ్ రామగిరి బిక్షం,తుడుం వీరభద్రం ,ఏపూరి వీరభద్రం,నేతకాని రాకేష్,ఎస్కే యాకూబ్ పాషా,కొదుమూరి నాగేశ్వరరావు ,బి రెడ్డి సంఘయ్య,వీరబోయిన ఐలయ్య, పొన్నం రమేష్ మురళి,సోమవరపు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి లో ఘనంగా ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదిన వేడుకలు

### జననేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పాలకుర్తి మండల బి.ఆర్.యస్ పార్టీ నాయకులు...







పాలకుర్తి జూలై 04 మేజర్ న్యూస్ (సూర్య) మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదిన వేడుకలు పాలకుర్తి మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత!! జనం మెచ్చిన నాయకుడు పేదల పెన్నిధి..!!
గరీబోళ్లకు అండ దండై..!!నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు కష్టం వచ్చిందంటే ఎల్లవేళలా అండగా ఉండే జన నాయకుడు" మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పుట్టినరోజు సందర్భంగా పాలకుర్తి సి సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి,టపాసులు కాల్చి ,మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ లో పండ్లు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో మొదటి స్థానంలో ఉంచారన్నారు. దయాకర్ రావు గారు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో చేసుకోవాలని మనసారా కోరుకున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య,సొసైటీ వైస్ చైర్మన్ కారు పోతుల వేణు,పాలకుర్తి పట్టణ పార్టీ అధ్యక్షుడు కడుదుల కర్ణాకర్ రెడ్డి,పాలకుర్తి మండల నాయకులు బానోత్ మహేందర్ నాయక్,
కత్తి సైదులు,లాకావత్ వెంకట్ నాయక్,వీరమనేని సోమేశ్వర్ రావు,కమ్మగాని నాగన్న, కటారి పాపారావు,వేణురావు,దొంతమల్ల గణేష్,నకిర్త యాకయ్య, వెన్నమనేని మురళీదర్ రావు,కోలా నారాయణ,నకీర్త యాకయ్య,మామిండ్ల శోభన్ బాబు,కందుకూరి రాజేంద్రచారి,పోశాల వెంకన్న, లాకావత్ సురేష్ నాయక్,కమ్మగాని వెంకన్న,బెజడి సురేష్,జోగు కుమార్,జక్కుల రాజు,ఉప్పల సాయి తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి





గణపురం రూరల్ జులై 04 మేజర్ న్యూస్ సూర్య: జులై 7న నిర్వహించేఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలనిలి జిల్లా ఇంచార్జి కొలికపోగు వెంకటేశ్వర్లు మాదిగ ఎం ఎస్ పి ఎమ్మార్పీఎస్ కో ఇంచార్జ్ అంబాల చంద్ర మొగిలి మాదిగ. ఎం ఎస్ పి నియోజకవర్గ ఇన్చార్జ్ గాజుల బిక్షపతి మాదిగ మండల ఇంచార్జి బొల్లి బాబు మాదిగ లు శుక్రవారం పిలుపునిచ్చారు.గణపురం మండలం చెల్పూర్, బస్వరావుపల్లి,ధర్మరావుపేట, సీతారాంపూర్ గ్రామంలో జెండా గద్దె లకు ముగ్గురు పోసే కార్యక్రమం నిర్వహించారు 2025జూలై 7 న ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పిమండల నాయకులు. దోగ్గేలా దేవేందర్ దూడపాక చిరంజీవి అల్లూరి శ్రీనివాస్ ఈర్ల రాజు పెరుక మనోహర్ అల్లూరి మోగిలి పోనగంటి మోగిలి కుక్కముడి కుమార్ బోచ్చు కొమురయ్య అంబల రాంబాబు కుక్కముడి సదయ్య భద్రయ్య గ్రామ నాయకులు బుడిది భద్రయ్య మాటేవడ ఐలయ్య మాట్లా సుమన్ కంపెల్లి శంకర్ కడారి బాబు కడారి కిరణ్ చిరంజీవి రమంచ భద్రయ్య ఈర్ల సారయ్య మంద రవి దేవేందర్ సోమిడి నీలు ఈర్ల అంబేద్కర్ లు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్స్ అప్పగింత



మహదేవపూర్ జులై 4 మేజర్ న్యూస్ సూర్య.మహదేవపూర్ గ్రామానికి చెందిన పోత సమ్మయ్య తనకు చెందిన ఒప్పో కంపెనీ ఎ 18 మోడల్ మొబైల్ ఫోను జూన్ 22 న పోగొట్టుకున్నాడు. మహదేవపూర్ పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోను ను కేవలం 10 రోజుల్లో గుర్తించి, ఎస్సై కె.పవన్ కుమార్ హెడ్ కానిస్టేబుల్ పున్నం శుక్రవారం మొబైల్ ఫోన్ ను సమ్మెకు అప్పగించారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మి గౌడ్... 100 కిలోల బియ్యం అందజేత..



కేసముద్రం, జూలై 4,కేసముద్రం మండలం అర్పనపల్లి గ్రామానికి చెందిన బబ్బురు రవి భార్య యాక లక్ష్మి ఇటీవల మృతిచెందగా విషయం తెలుసుకున్న గోపా డివిజన్ అధ్యక్షులు, సమ్మిగౌడ్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ శుక్రవారం మృతురాలి కుమారుడు కార్తీక్, కుమార్తె సుష్మలను పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మృతురాలి కుటుంబాన్ని వంద కిలోల బియ్యం అందజేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో కేజీకేఎస్ మండల అధ్యక్షులు బబ్బురు ఉప్పలయ్య, మాజీ సర్పంచ్ గంధసిరి సోమయ్య, మోడం రాజు,ఈర యాదమ్మ, సింగని మల్లేష్,షేక్ జానీ, గంగపురపు వెంకన్న, గంధం సంతోష్,షేక్ సైదులు,వెంకన్న, విజేందర్,కృష్ణ ,సాంబయ్య,యాకన్న, సతీష్, రవి,హరీష్,రఫీ, అషూ, హర్షిత్,విజేందర్, రవి, కిషన్,అరవింద్,విజేందర్,సోమయ్య, ప్రణయ్,రంగయ్య,సద్దాం, మొగిలి,సత్యం, సుధాకర్,రాము, రమ, జ్యోతి,శ్రావణి, జయమ్మ, శోభ, ఫాతిమా, కొమురమ్మ,రేణుక తదితరులు పాల్గొన్నారు.

# గుండాల బ్రహ్మయ్య దశదినకర్మకు హాజరైన చిలువేరు సమ్మయ్య గౌడ్..



కేసముద్రం, జూలై 4:చిన్న నాగారం గ్రామానికి చెందిన మిడ్ వెస్ట్ గ్రానైట్ లో ప్రొక్లైనర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న గుండాల సారయ్య తండ్రి గుండాల బ్రహ్మయ్య ఇటీవల మరణించగా శుక్రవారం నిర్వహించిన దశదినకర్మకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై మృతుని కుమారులు గుండాల సమ్మయ్య, సారయ్య లను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మృతుడు బ్రహ్మయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ ఆయన చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో సమ్మయ్య గౌడ్ వెంట ఎర్రం శెట్టి అశోక్,దాసరి ప్రకాష్, రవి,బైరు వినయ్, గుర్రం రాజేష్, ఉడుత అనిల్ తదితరులు ఉన్నారు.

# శభాష్ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి...

## యంత్రంతో అండర్ బ్రిడ్జి,నాలా లోని రాళ్లు, మట్టిని తొలగింపు



పరిసర ప్రాంత ప్రజల హర్షం
మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డికి కృతజ్ఞతలు
తెలుపుతున్న ప్రజలు

కేసముద్రం,జూలై 4:కేసముద్రంలో కొన్ని నెలల క్రితం కురిసిన భారీ వర్షాల కారణంగా అంబేద్కర్ సెంటర్, రైల్వే అండర్ బ్రిడ్జ్ నుండి వర్షపు నీరు సక్రమంగా ప్రవహించకపోవడంతో అంబేద్కర్ సెంటర్ పూర్తిగా జలమయం కావడంతో పాటు రోడ్డుకు ఇరువైపుల ఉన్న ఇండ్లు, షాపులు నీట మునిగాయి.దీంతో వారు ఆర్థికంగా నష్టపోయారు. ప్రజలు,వాహనాల రాకపోకలకు సైతం తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ విషయాన్ని కేసముద్రం స్టేషన్ మాజీ ఉపసర్పంచ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోలేపాక నాగరాజు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి శుక్రవారం ఎక్సవేటర్ యంత్రంతో అండర్ బిడ్జితో పాటు రైల్వే ట్రాక్ వరకు నీరు పోయే విధంగా ఆ ప్రాంతంలో పేరుకుపోయిన రాళ్లు, బురదను తీయించి వర్షపు నీరు,మురుగు నీరు సక్రమంగా ప్రవహించేలా చర్యలు తీసుకున్నారు.ఎంతో కాలంగా ఎదుర్కొంటున్న తమ సమస్యను పరిష్కరించిన మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డికి అంబేద్కర్ సెంటర్, సంతోష్ నగర్ కట్ట ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, కొయ్యగూరి యాకూబ్ రెడ్డి, ఓలం మురళి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు శివారపు శ్రీధర్, జలీల్, మంగీలాల్, గండి శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొణిజేటి రోశయ్య రాష్ట్రానికి గొప్ప సేవలు అందించారు.



ఉమ్మడి రాష్ట్రానికి ఆర్థిక మంత్రి గా
అద్భుతంగా రాణించారు
మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్

పాలకుర్తి జూలై 04 మేజర్ న్యూస్ (సూర్య)ముఖ్యమంత్రి గా,రాష్ట్ర గవర్నర్ గా,ప్రజా ప్రతినిధిగా కొణిజేటి రోశయ్య గొప్ప సేవలు అందించారని పాలకుర్తి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్ అన్నారు.మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక మండల ఆర్యవైశ్య సంఘం కార్యాలయంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఆర్య వైశ్యులు పాల్గొని రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ఇతర రాష్ట్రాలకు గవర్నర్ గా విశిష్టమైన సేవలు అందించారని తెలిపారు. రోశయ్య రాజకీయ జీవితమంతా ప్రజల సంక్షేమం, నిస్వార్థ సేవకే అంకితమైందని ఆయన సేవలను గుర్తు చేశారు. ఆచరణలో సాధారణత, పరిపాలనలో ప్రతిభ ఆయన ప్రత్యేకతని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్యవైశ్యులు మాట్లాడుతూ రోశయ్య సేవల్ని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చిదర జగదీశ్,జిల్లా సలహాదారులు రాపాక సత్యనారాయణ, బజ్జూరి వేణుగోపాల్,ఇమ్మడి దామోదర్,జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు నాగమళ్ళ సోమేశ్వర్, పట్టణ అధ్యక్షుడు రాపాక రఘు,జిల్లా యువజన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గజ్జి సంతోష్ కుమార్,స్టేట్ కౌన్సిల్ మెంబెర్ బోనగిరి విద్యాసాగర్,మండల ప్రధాన కార్యదర్శి తమ్మి రాంబాబు,కోశాధికారి వనమాల శ్రీనివాస్,నాయకులు నంగునూరి రవీందర్, బోనగిరి కృష్ణమూర్తి,నంగూనూరి మహేష్,రాపాక అనిల్,దొడ్డ వెంకటేశ్వర్లు, తమ్మి మధు, నంగునూరి సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తి ప్రదాత నైజాం తూటాలకు నేలరాలిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య



పాలకుర్తి జూలై 04 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తి ప్రదాత నైజాం తూటాలకు నేలరాలిన తొలి అమరుడుదొడ్డి కొమురయ్య అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అన్నారు.శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయిధ పోరాట యోధురాలు ఐలమ్మ స్మారక భవనంలో దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతిని సిపిఎం ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలన భూస్వాముల అణిచివేత, అరాచకాలు. వెట్టిచాకిరికి వ్యతిరేకంగా రైతులు, కూలీలు,పేదలు చేసిన ఒక చారిత్రక తిరుగుబాటు తెలంగాణ రైతాంగ సాయిధ పోరాటం. దొడ్డి కొమురయ్య ఒక సాధారణ గొర్రెల కాపరి కుటుంబంలో జన్మించిన యువకుడని నిజాం పాలనలో భూస్వాములు దొరలు రైతులను కూలీలను దోపిడీ చేస్తూ వెట్టిచాకిరి అన్యాయమైన పన్నులతో అణిచివేస్తూన సందర్భంలో ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో రైతులు కమ్యూనిస్టు నాయకులు అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడారనీ విసునూరు రామచంద్ర రెడ్డి తల్లి జానకమ్మ లివి కోసం రైతులను వెట్టిచాకిరి కోసం వృత్తిదారులను చిత్రహింసలను తట్టుకోలేక 1946 జూలై 4న శాంతియుతంగా నిరసన ప్రదర్శన చేపట్టారని. సమ్మె డిమాండ్ల నినాదాలతో కదులుతున్న ర్యాలీ గడి ముందుకు రాగానే దేశ్ముకు రామచంద్రారెడ్డి గుండాలు గడి గోడల పై నుండి కాల్పులు జరిపి గుండాల తుపాకీ గుళ్ళకు ఎదురొడ్డి కొమురయ్య నేలకొరిగాడని కొమురయ్య పోరాటం కేవలం భూమికోసం మాత్రమే కాదని సామాజిక సమానత్వం.వెట్టిచాకిరి నిర్మూలన కోసం కులవర్గ వివక్షాలు సామాజిక అసమానతలు కొనసాగుతున్నాయని మతోన్మాదం పడగవిప్పి బుసలు కొడుతుందని. దళితులు. ఆదివాసులు. మైనార్టీలు.మహిళలు ఇతర అణగారిన తరగతులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాటాల హక్కుల కోసం కొమురయ్య స్ఫూర్తితో ఉద్యమించాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సోమసత్యం,ముస్కు ఇంద్రారెడ్డి, సిఐటియు నాయకులు ఎడవెల్లి కుమార్, గాదపాక ఎల్లయ్య, రాచర్ల రాజు, జి కరీం, ఏ సందీప్, జి పరశురాములు, జి సమ్మయ్య, సారయ్య, ఏమ్ ఉప్పలయ్య, మల్పరాజు నరేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# లంబాడా భాష మాట్లాడే ఎంపీలు ఎమ్మెల్యేలు వెంటనే రాజీనామా చేయాలి..!



సంగెం,జూలై 04( మేజర్ న్యూస్ సూర్య):తెలంగాణ రాష్ట్రంలో ఉన్న లంబాడి భాష మాట్లాడే ఎంపీలు ఎమ్మెల్యేలు తక్షణమే రాజీనామా చేయాలని నాయక్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ధారావత్ సాంబ నాయక్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల ఎంపీలు ఎమ్మెల్యేలు తక్షణమే రాజీనామా చేయాలని ఆయన అన్నారు. లంబాడి భాష ఆరె భాష ఎరుకలి భాష కేరళ సింగమలై భాష కావాలని దేశంలో ఉన్న రాష్ట్రాలలో కార్యకర్తలు నాయకులు గ్రామాలలో ఉన్న ప్రజలు భాషా లిపి రైటర్ సాంబా నాయక్ ను కోరారని తెలిపారు. అదేవిధంగా ఎవరైత్తే ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా రాజీనామా చేసి మళ్ళీ ఎలక్షన్లలో నిలబడితే లంబాడి భాష మాట్లాడే వారు అధిక మెజార్టీతో గెలిపిస్తారని ఆయన తెలిపారు. అదేవిధంగా గ్రామాలలో ఉన్న లంబాడీ బాష ఎరుకలి బాషా అరేబాషా మాట్లాడే ప్రజలు వారి వారి స్థానాలలో వారినే నిలబెట్టి గెలిపించటంలొ నాయక్ పార్టీ ముందుంటదని తెలిపారు

## శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో మహనీయుల వర్ధంతి..



కేసముద్రం జూలై 4: కేసముద్రం మున్సిపల్ పరిధి,కేసముద్రం విలేజ్ లోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో శుక్రవారం స్వామి వివేకానంద,దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్రా యాకాంతం గౌడ్ మహనీయుల చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం యాకాంతం గౌడ్ మాట్లాడుతూ.. భారతీయ ఆధ్యాత్మికత విశిష్టతను హిందూ ధర్మ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన దార్శనికుడు స్వామి వివేకానంద అన్నారు. తెలంగాణ స్వయం పాలన ఆకాంక్షలకు ఊపిరి పోసిన సాయుధ పోరాట కాలపు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు. మహనీయుల జీవిత చరిత్రను తెలుసుకొని వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్క విద్యార్థి నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గడ్డమీది నవీన్ కుమార్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కల్వల మోడల్ స్కూల్లో మెగా హెల్త్ క్యాంప్..



కేసముద్రం, జూలై 4 : కేసముద్రం మండలం, కల్వల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పరిమి నవీన్ ఆధ్వర్యంలో శుక్రవారం మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఈఓ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలుచున్న సందర్భంగా ఈ క్యాంపు నిర్వహించామని,బాల బాలికలకు పరీక్షలు నిర్వహించి అందులో పది మంది అమ్మాయిలు రక్తహీనత ఉన్నట్టుగా గుర్తించినట్లు తెలిపారు. అందుబాటులో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందులు విద్యార్థులకు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎన్ఎం. హేమ, ప్రవళిక ఉపాధ్యాయులు రమేష్ సురేందర్, నరసయ్య, చంద్రమోహన్,పార్థసారథి, రమ్య తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యంచేస్తున్నాయి



## సిపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి.

నెల్లికుదురుజులై4మేజర్ న్యూస్(సూర్య) కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూపేదలకు దక్కకుండా చేస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారంమండల కేంద్రంలోని గెస్ట్ హౌస్ లో సిపిఎం మండల శాఖ ఆధ్వర్యంలో బాబు గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగాజిల్లా కార్యదర్శి సాధన శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూరాష్ట్రంలో రైతులకుసబ్సిడీపై విత్తనాలు ఎరువులు ఇవ్వకుండాప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిచేస్తుందని దుయ్యబట్టారు. జిల్లాలో పోడు భూములను సాగు చేసుకుంటున్నా వారికి పట్టాలు ఇవ్వాలనిప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా వ్యతిరేకవిధానాలనునిరసిస్తూజూలై 9నదేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పారిశ్రామిక కార్మికులు, అసంఘటిత కార్మికులు,వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోసిపిఎం మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు,నాయకులు తోట నరసయ్య,బాణాలయాకయ్య,గణపురంఎల్లయ్య, భూక్య బిక్షపతి,ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సభకు తరలి వెళ్లిన నాయకులు



మహదేవపూర్ జులై 4 మేజర్ న్యూస్ సూర్య. మహదేవపూర్ గ్రామానికి చెందిన పోత సమ్మయ్య తనకు చెందిన ఒప్పో కంపెనీ ఎ 18 మోడల్ మొబైల్ ఫోను జూన్ 22 న పోగొట్టుకున్నాడు. మహదేవపూర్ పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోను ను కేవలం 10 రోజుల్లో గుర్తించి, ఎస్సై కె.పవన్ కుమార్ హెడ్ కానిస్టేబుల్ పున్నం శుక్రవారం మొబైల్ ఫోన్ ను సమ్మెకు అప్పగించారు.

## హసన్ పర్తిలో ఘనంగా మాజీ మంత్రి దయాకర్ రావు జన్మదిన వేడుకలు.



హసన్పర్తి, జులై 4, మేజర్ న్యూస్ (సూర్య). మండల కేంద్రంలో శుక్రవారం మాజీ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బండి రజనీ కుమార్, మాజీ ఆత్మ చైర్మన్ కందుకూరి చంద్రమోహన్ ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, శ్రీ రాజరాజేశ్వరి దేవాలయం లో పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బోడ యుగంధర్, పోతారాజు ప్రభాకర్, సొసైటీ డైరెక్టర్ వీసం కర్ణాకర్ రెడ్డి, పార్టీ ఉపాధ్యక్షులు జన్ను కిషన్, యూత్ అధ్యక్షులు వల్లాల శ్రీకాంత్,గౌరిశెట్టి కృష్ణమూర్తి, నద్దునూరి నాగరాజు, గరిగే మురళి, మేకల శోభన్,పప్పుల కుమారస్వామి, మేకల ప్రభాకర్, మేకల కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసుల పంపిణీ

**- హెచ్ ఎం జి.అర్జున్ నాయక్**



మరిపెడ,జూన్ 04,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సీతారాంపురంలో విద్యార్థిని విద్యార్థులకు మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా ఆర్యవైశ్య సంఘం మరిపెడ వాసవీ క్లబ్ సంయుక్తంగా గ్లాసులు,ప్లేట్లు పంపిణీ చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆర్యవైశ్య సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు తల్లాడ వెంకట రామారావు మాట్లాడుతూ ఎంతో దార్శనికత,ముందు చూపు కలిగిన మాజీ గవర్నర్,మాజీ ముఖ్యమంత్రి రోశయ్య జన్మదిన పురస్కరించుకొని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సీతారాంపురం 150 మంది విద్యార్థులకు విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేయడం జరుగిందని అన్నారు. పాఠశాలలకు కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ ఎప్పుడు ముందుంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాల చదివే విద్యార్థులకు తమ సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని వారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీఎస్ఎస్ సీతారాంపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు ఆర్యవైశ్య సంఘం,వాసవి క్లబ్ సహకారం అందించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం,వాసవి క్లబ్,కిరాణా అసోసియేషన్ ప్రతినిధులు మచ్చ. వెంకట నరసయ్య,వుప్పల నాగేశ్వరరావు,కందిబండ ప్రసాద్ తల్లాడ చంద్రమోహన్ బుద్ధ శ్రీను,గర్రెపెల్లి. వెంకన్న ఉప్పల. సత్యనారాయణ భరత్,మధు,పురుషోత్తం పాఠశాల ఉపాధ్యాయ బృందం ఎ.సునీల్ కుమార్,జి మంగీలాల్,లింగాల మహేష్ గౌడ్,వెంకటేశ్వరరావు,సందీప్,కవిత,ఆదిలక్ష్మి,సారిక తదితరులు పాల్గొన్నారు.

## ఖర్గే సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**- జెండా ఊపి వాహనాలను ప్రారంభించిన మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి**



శాయంపేట, జులై 4, మేజర్ న్యూస్ సూర్య : రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకోసం హైదరాబాద్ లో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ సభకు మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో మండల, గ్రామ ముఖ్య నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి పార్టీ జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. ఈ సభలో ముఖ్య అతిథిగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పాల్గొని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడం కోసం వారికి దిశా నిర్దేశం చేయనున్నారని బుచ్చిరెడ్డి తెలిపారు. సభకు తరలిన వారిలో చిదం రవి, వైనాల కుమారస్వామి, నిమ్మల రమేష్, హింగే భాస్కర్,శానం కుమారస్వామి, లడే రాజ్ కుమార్,మిట్టపల్లి సతీష్,మారపల్లి వరదరాజు, మసికే కుమార్,మామిడిపల్లి సాంబయ్య, మాడిశెట్టి చిరంజీవి,సుధాకర్,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# బేతోలులో ఘనంగా భక్తిశ్రద్ధలతో సవార్లకు మొక్కులు



మహబూబాబాద్ టౌన్ జులై 04 మేజర్ న్యూస్ (సూర్య) మహబూబాబాద్ మున్సిపాలిటీపరిధిలోని బేతోలులో గ్రామంలో పీరీల సవర్ల సందడిశుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. మత సామరస్యానికి ప్రతీకగా హిందూ, ముస్లింలు సోదరభావంతో మొహరం వేడుకలు పల్లెల్లో అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా షేక్ యూసుఫ్. మాట్లాడుతూ.. పీరీల కొట్టంలో హుస్సేన్ హసేన్ పగటి సవారినీ బయటకు తీసినప్పుడు పీరీలకు ఊదు పొగలతో ప్రార్థనలు చేసి ముందుగా కొబ్బరికాయలు కొట్టి బయటికి తీసినప్పుడు భక్తులు తాకుతూ దప్పు చప్పులతో సంబురాలు జరుపుకున్నారు. హుస్సేన్ సవార్లు కొలువుదీరగా హిందూ ముస్లిం భక్తులు పెద్ద ఎత్తున సవార్లకు పూలు ఊదు రంగులు దట్టీలు కుడకలు బెల్లం తయారు చేసిన బాసింగాలు తొట్టెలు ఇచ్చి. యాటపోతు కందుర్లు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ముస్లిం మత పెద్దలతో కలిసి వివిధ కూడళ్లలో దప్పు చెప్పుల మధ్య పీరీల ఊరేగింపు నిర్వహించారు. మత పెద్దలు మొహరం కమిటీ బాధ్యులు షేక్ మస్తాన్. షేక్ మొహుద్దీన్. షేక్ మైబు. షేక్ షరీఫ్. ఖాదర్ బాబా. షేక్ షబ్బీర్. షేక్ పాషా. షేక్ ఖయ్యూం. సయ్యద్ సత్తార్. షేక్ ఖాజా. షేక్ లతీఫ్. షేక్ మదర్. షేక్ జావిద్. షేక్ ఫక్రుద్దీన్. షేక్ ఇమ్రాన్పాల్గొన్నారు.

# ఓటరు నమోదు అధికారులకు శిక్షణ





**ముఖ్య అతిథి గా పరకాల ఆర్డీవో డాక్టర్ కె .నారాయణ పాల్గొన్న ఆత్మకూరు దామెర మండలాల తహశీల్దార్లు బూత్ లెవెల్ అధికారులు సిబ్బంది**

ఆత్మకూరు జూలై 04 ,మేజర్ న్యూస్ (సూర్య):ఆత్మకూరు మండల కేంద్రంలో మండల సహాయ ఎన్నికల అధికారి మరియు తహసిల్దార్ ఎన్ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరు దామెర మండలాల ఓటరు నమోదు బూత్ అధికారుల కు శుక్రవారం రోజంతా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరకాల రెవెన్యూ డివిజనల్ అధికారి డాక్టర్ కె నారాయణ మాట్లాడుతూ ఓటరు నమోదు ,తొలగింపులు, బదిలీ, మార్పులు ,చేర్పులకు సంబంధించి వినియోగించే పారాలపై బి ఎల్ ఓ లకు మాస్టర్ టీచర్ల ద్వారా శిక్షణ నిర్వహించామన్నారు. ముఖ్యంగా తొలగింపుల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని మరియు ఓటర్ నమోదు అనేది నిరంతర ప్రక్రియ అన్న విషయం పై ప్రజలకు అవగాహన కల్పించాలని బిఎల్ఓ లకు వివరించామన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్ నమోదు చేసుకునే విధంగా బి ఎల్ వోలు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దారు (ఎన్నికలు )సూర్య ప్రకాష్ సీనియర్ అసిస్టెంట్లు మరియు ఆత్మకూరు దామెర మండలాల డిప్యూటీ తాసిల్దారులు ఎల్ .భాస్కరమూర్తి, యూసఫ్ ఖురేషి ,సూపర్వైజర్లు మరియు తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జూలై 17న జరిగే రాష్ట్ర వ్యాప్తంగా రైలు రోకోను విజయవంతం చేయాలి

### జాగృతి రాష్ట్ర నాయకులు అమ్మ అశోక్



శాయంపేట, జులై 4,మేజర్ న్యూస్ సూర్య : ఈనెల 17న తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగే రైలు రోకో కార్యక్రమానికి జాగృతి కార్యకర్తలు, అభిమానులు పెద్ద మొత్తంలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర జాగృతి నాయకులు అమ్మాయి అశోక్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి ఎమ్మెల్సీ కవిత కేంద్రం పైన చేస్తున్న పోరులో జాగృతి యువత, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొంటారని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తరువాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనికోరారు. తెలంగాణ జాగృతి యుపీఎఫ్ ఒత్తిడితో అసెంబ్లీలో ప్రభుత్వం మూడు బీసీ బిల్లులు పెట్టిందని ఇది తెలంగాణ జాగృతి విజయమని ఈ సందర్భంగా తెలియజేశారు. రాజకీయ అవకాశాల్లో బీసీ మహిళల పరిస్థితి దారుణంగా ఉందని,మహిళా రిజర్వేషన్లు బీసీలకు ఉపయోగంగా ఉండాలని ఎమ్మెల్సీ కవిత చేసిన దాన్ని జాగృతి యువత పూర్తి మద్దతుగా ఉంటుందని తెలియజేశారు. సమాజంలో 56 శాతం సంబంధించి హక్కులు కోరుతుంటే కచ్చితంగా మానవ హక్కుల సంబంధించింది అన్ని కవిత చేసిన దానికి పూర్తిగా ఏకీ భవిస్తూ కచ్చితంగా రైలు రోకొని ఉమ్మడి వరంగల్ వ్యాప్తంగా ఉన్న గ్రామీణ యువత వారికి దగ్గరలో ఉన్న రైల్వే స్టేషన్ ప్రాంతాలలో ప్రతి ఒక్క దగ్గర కూడా పాల్గొని కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు గుడికందుల శివ,దురిశెట్టి రేవంత్,ఇనుగాల వంశీ, శ్రీకాంత్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## హసన్పర్తి పెద్దమ్మ తల్లి ఆలయంలో శాకంబరి ఉత్సవం

### పాల్గొన్న రాష్ట్రకార్యవర్గ సభ్యులు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్



హసన్పర్తి, జులై 4, మేజర్ న్యూస్ (సూర్య).ఆషాఢ మాసం సందర్భంగా హసన్పర్తిలోని పెద్దమ్మ తల్లి ఆలయంలో శుక్రవారం పెద్దమ్మతల్లి విగ్రహానికి శాకంబరి ఉత్సవాన్ని శ్రద్ధాభక్తులతో నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. డివిజన్ ప్రజలు అమ్మవారి ఆశీస్సులతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. మాజీ ఎంపిటిసి పిట్టల కుమారస్వామి, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శీలం పృథ్వీరాజ్, దాసరి రాజు, జల్లి బాలరాజ్, గుడిశాల రవి ప్రసాద్, మట్టెడ సుమన్,శీలం బిక్షపతి, శీలం రాజేందర్, పెద్దమ్మ కుమారస్వామి, ఆలయ ప్రధాన అర్చకులు, తదితర ముదిరాజ్ బంధుమిత్రులు పాల్గొన్నారు.

# మత్తుకు బానిసై జీవితాన్ని ఆగం చేసుకోవద్దు





### - మత్తు పదార్థాలతో కుటుంబాలు కుప్పకూలిపోతున్నాయ్

### - ఎం జె పి పాఠశాలలో మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు

కమలాపూర్ జులై 04 మేజర్ న్యూస్ సూర్య :- మత్తుకు బానిసై బంగారు భవిష్యత్తును కుప్ప కూల్చుకోవద్దని సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రహసిత్ అన్నారు. శుక్రవారం కమలాపూర్ లోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాలలో మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థి దశలో గురువులు చెప్పిన దారిలో నడుస్తూ బంగారు భవిష్యత్తుకు దారులు వేసుకోవాలని సూచించారు. కోటి ఆశలతో తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు కోసం రెక్కల ముక్కలయ్యేలా కష్టపడుతూ ఎలాంటి కష్టం రాకుండా విద్యను అందిస్తున్నారని వారిని గౌరవించి బాధ్యతలను అలవర్చుకొని చెడు మార్గంలో వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాఠశాలలోని విద్యార్థులు ఎవరైనా దురాల వాట్లకు అలవాటు పడితే వెంటనే ప్రిన్సిపాల్ కి సమాచారం అందించాలన్నారు. చెడు వ్యసనాలను నుండి విముక్తి పొందడానికి టెలి మానస్ 14416కి చరవాణి ద్వారా సమస్యలను పరిష్కరించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజ్, హెచ్ ఈ ఓ రవీందర్, సోషల్ వర్కర్ నరేష్, పాఠశాల ఉపాధ్యాయలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హసన్పర్తి బీజేపీ నాయకులు,కార్యకర్తలపై నమోదైన తప్పుడు కేసు కొట్టివేత




హసన్పర్తి, జులై 4, మేజర్ న్యూస్ (సూర్య).గత పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నిబంధనలు ఉల్లంఘించారనే తప్పుడు ఆరోపణలతో 2024 మే నెలలో హసన్పర్తి బీజేపీ నాయకులపై అక్రమంగా నమోదైన కేసు, రాధారంగా తేలడంతో పిడిఎం కోర్టులో జడ్జ్ శ్రీ మతి శాంతి సోనీ గారు పూర్తిగా కేసును పూర్తిగా కొట్టివేయడం జరిగింది. ఈ కేసుకు సహకరించిన అడ్వకేట్లు పి. నరసింహ రాములు, ఎం. మహేందర్, వీరస్వామి వీరికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కేసు ద్వారా నిజాయితీగల కార్యకర్తలపై తప్పుడు సమాచారంతో ఎలా కుట్రలు జరుగుతున్నాయో స్పష్టమైందన్నారు. న్యాయవ్యవస్థపై ఉన్న మా గాఢమైన నమ్మకమే ఈ న్యాయ విజయానికి ప్రధాన కారణం. ఈ కేసులో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, మాజీ ఎంపీటీసీ పిట్టల కుమారస్వామి, రైల్వే బోర్డు సభ్యులు దాసరి రాజు, హసన్పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి, నాయకులు చకిలం రాజేశ్వరరావు, మట్టెడు సుమన్, శీలం బిక్షపతి, గడిపి సుమన్ తదితరులు ఉన్నారు. బాలుర పాఠశాలలో మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థి దశలో గురువులు చెప్పిన దారిలో నడుస్తూ బంగారు భవిష్యత్తుకు దారులు వేసుకోవాలని సూచించారు. కోటి ఆశలతో తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు కోసం రెక్కల ముక్కలయ్యేలా కష్టపడుతూ ఎలాంటి కష్టం రాకుండా విద్యను అందిస్తున్నారని వారిని గౌరవించి బాధ్యతలను అలవర్చుకొని చెడు మార్గంలో వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాఠశాలలోని విద్యార్థులు ఎవరైనా దురాలవాట్లకు అలవాటు పడితే వెంటనే ప్రిన్సిపాల్ కి సమాచారం అందించాలన్నారు. చెడు వ్యసనాలను నుండి విముక్తి పొందడానికి టెలి మానస్ 14416 కి చరవాణి ద్వారా సమస్యలను పరిష్కరించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజ్, హెచ్ ఈ ఓ రవీందర్, సోషల్ వర్కర్ నరేష్, పాఠశాల ఉపాధ్యాయలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీపీ తిరుపతి రెడ్డి



శాయంపేట, జులై 4,మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని గంగిరేణిగూడెం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాంశెట్టి లక్ష్మారెడ్డి గారి మేనమామ పోతు రాములు ఇటీవల మరణించగా శాయంపేట మాజీ ఎంపీపీ మెతుకు తిరుప తిరెడ్డి శుక్రవారం రాములు గృహానికి వెళ్లి రాములు చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వేడుకున్నారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అయన వెంట రాంశెట్టి లక్ష్మారెడ్డి, మారెపెల్లి నందం, మారెపెల్లి మోహన్, మేకల వెంకటేశ్వర్లు, గాదె రాజేందర్, దైనంపల్లి కరుణ్ బాబు, పోతు రమేష్, సురేష్, శానం పరమేశ్వర్, రాంశెట్టి కొమురయ్య, భాస్కర్, భూక్య రమేష్ , మామిడి మొగిలి, జాలిగపు అశోక్,దాసి శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంకెన్ డ్రైవ్ కేసులో పట్టు బడ్డ వ్యక్తి కి ఒక రోజు జైలు వెయ్యి జరిమానా

శాయంపేట, జులై 4,మేజర్ న్యూస్ సూర్య : శాయంపేట మండలంలోని హుస్సేన్ పల్లి గ్రామానికి చెందిన కొలె మధుకర్ 29వ తారీకు జూన్ ఆదివారం రోజు న డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో దొరికగా,జులై 4 వ తారీకు శుక్రవారం రోజున శాయంపేట కోర్టు కానిస్టేబుల్ కె రతీష్ అట్టి వ్యక్తి ని పరకాల సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కొప్పుల శంకర్ ముందు హాజరు పరచగాకొలె మధుకర్ కు ఒకరోజు జైలు శిక్ష మరియు 1000/- జరిమానా విధించారు. మరియు ఇంకా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో దొరికిన4 గురు వ్యక్తులకు గాను 3100/-జరిమాన విధించారు.

## ఎంపీడీవో కార్యాలయంలో మాజీ సీఎం రోశయ్య జయంతి వేడుకలు



కమలాపూర్ జూలై 04 మేజర్ న్యూస్ సూర్య :- హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కమలాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం రోశయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గుండె బాబు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రిగా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా సేవలందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రమేష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీ సీటు సాధించిన కేసముద్రం విలేజ్ జడ్పీ హైస్కూల్ విద్యార్థి యశ్వంత్.. విద్యార్థిని అభినందించిన హెచ్ఎం చీకటి వెంకట్రాం నర్సయ్య..



కేసముద్రం, జూలై 4: తెలంగాణలోని బాసర, మహబూబ్ నగర్ ఆర్జీయూకేటి లోని (ఐఐఐటి) 2025-26 సంవత్సరం గాను ఆరు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ బిటెక్ కోర్సు ప్రవేశాలకు శుక్రవారం ఎంపికైన విద్యార్థుల జాబితా ప్రకటించగా కేసముద్రం విలేజ్ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి గుండెల యశ్వంత్ బాసర ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీకటి వెంకట్రాం నర్సయ్య తెలిపారు. ఈ సందర్భంగా యశ్వంత్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీకటి వెంకట్రాంనర్సయ్య, పాఠశాల ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ ఎండి సలీమా గ్రామ ప్రముఖులు అభినందించారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి





**- ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిలువ లేకుండా చూసుకోవాలి**

**- ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రజలను చైతన్యం చేయాలి**

**ఎంపీడీవో గుండె బాబు**

కమలాపూర్ జులై 04 మేజర్ న్యూస్ సూర్య :- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో గుండె బాబు అన్నారు. శుక్రవారం కమలాపూర్ రైతు వేదికలో పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్, ఆశ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలకు వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై ఏఎన్ఎం,ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్తూ అవగాహన కల్పించాలన్నారు. ఇంటి యాజమానులు పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకునేలా తగు సూచనలు చేయాలన్నారు. గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజ్ ను ఎంపీడీవో గుండె బాబు కోరారు. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో ముందస్తుగా హెల్త్ క్యాంప్ లు నిర్వహించామని ఎలాంటి ఆరోగ్య సమస్య వచ్చిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చి చూపెట్టుకోవాలని ప్రజలకు సూచించడం జరిగిందని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజ్ తెలిపారు. ఎప్పటికప్పుడు ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలతో ప్రజల ఆరోగ్యం పై సమాచారాన్ని సేకరించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి చేతన్ రెడ్డి, డాక్టర్ పద్మలత, పల్లె డాక్టర్లు, ఆర్ డబ్ల్యూఎస్ఏఈ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ సభకు భారీగా తరలి వెళ్లిన కాంగ్రెస్ నేతలు






**- సభకు వెళ్తున్న బస్సు కు జెండా ఊపి ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి**

కమలాపూర్ జులై 04 మేజర్ న్యూస్ సూర్య :- జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో టిపిసిసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక న్యాయ సమరభేరి సభకు కమలాపూర్ మండలం నుండి భారీగా సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు,ముఖ్య నేతలు తరలి వెళ్ళారు. కాంగ్రెస్ నాయకులు వెళ్తున్న బస్సు కు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక న్యాయమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుందని, భారత రాజ్యాంగంపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టేలా ఏఐసిసి అగ్ర నేత ఎంపీ రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభను ఎల్బీ స్టేడియంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సభకు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు కర్గే రాక తో కార్యకర్తల్లో ఉత్సాహం నిప్పుతుందన్నారు. భారత రాజ్యాంగం పట్ల కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను ఎండగట్టడమే ప్రధాన లక్ష్యంగా గ్రామాల్లో పనిచేయాలని జై బాపూ జై భీమ్ ఈ సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. ఈ సభతో గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి పార్టీ కమిటీ అధ్యక్షులకు,ముఖ్య నాయకులకు భవిష్యత్తు కార్యాచరణ పై దిశా నిర్దేశం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుల్లూరి శ్రీనివాసరావు, బొల్లం రాజిరెడ్డి, పోడేటి బిక్షపతి, తడక శ్రీకాంత్, మాట్ల రమేష్, కెత్తె రవి, విష్ణుదాసు వంశీధర్ రావు, గట్టు శ్రీధర్, గూడెపు మొగిలయ్య, బాలపూరి కనకరత్నం, పెరుమండ్ల పరశురాములు, తాటిపాముల రాములు, శనిగరపు రమేష్, మాట్ల రాజేష్, పల్లె సమ్మిరెడ్డి, చిలువేరు రవీందర్, కూచన నర్సింగ్గం, యుగంధర్, రాజు, వంటకాల రాజిరెడ్డి, భాష బోయిన రమేష్, కొలుగోరి కుమార్ పాల్గొన్నారు.

## కొత్తగూడ మండల కేంద్రంలో ఘనంగా దొడ్డి కొమురయ్య,79 వ వర్ధంతి వేడుకలు.

కొత్తగూడ, జులై 04 (మేజర్ న్యూస్ (సూర్య)దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి వేడుకలను శుక్రవారం రోజున మండల కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూలమాలతో అలంకరించి ఘన నివాళు లర్పించారు. అనంతరం యాదవ సంఘం మండల అధ్యక్షులు,నను బోతుల లింగన్న యాదవ్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య నిజాం నిరంకుశ పాలనపై రజాకారులపై భూమి కోసం భుక్తి కోసం ఎదురోడి పోరాడీ తన ప్రాణాలను అర్పించారని పేర్కొన్నారు. తెలంగాణ యువతకు ఆదర్శప్రాయుడైన ఆయన ఆశయాల కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని అన్నారు. ప్రభుత్వం దొడ్డి కొమురయ్య జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మన బోయిన వేణు యాదవ్, తుపాకుల పరుశురాం, గజ్జి కొమురెల్లి, లంకలపల్లి శ్రీను, చెవ్వ కొమురయ్య, బండి మల్లేష్, బొల్లు శీను, గద్ద అశోక్, చిలుకల అశోక్, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, భూపతి తిరుపతి, మండల అధికార ప్రతినిధి, భానోత్ నెహ్రు నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టాలని చూస్తున్న బిజెపి

## గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళనం సభకు బయలుదేరిన నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు..



నడికుడ జులై 5 మేజర్ న్యూస్ సూర్యహైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో జరగబోయే జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొంటున్న అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సారథ్యం లో భాగంగా గ్రామ,పట్టణ,మున్సిపల్ స్థాయి కాంగ్రెస్ నాయకులు,వార్డ్ నాయకులు,ముఖ్య కార్యకర్తల సమ్మేళనానికి పరకాల నియోజకవర్గం నడికూడ మండలం నుంచి లోని స్థానిక బస్సు స్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ జండా ఊపి బస్సును ప్రారంభించిన లినడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా గ్రామ శాఖ అధ్యక్షులతో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేరుగా ముఖాముఖి సమావేశం కానున్నారని అన్నారు,. ఈ కార్యక్రమం లో నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,అన్ని గ్రామాల అధ్యక్షులు,బూత్ సభ్యులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## ..కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి పరీక్షలు బ్రాంచ్ మేనేజర్ నవీన్



ఆత్మకూరు జులై 04, మేజర్ న్యూస్ (సూర్య):శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని కెనరా బ్యాంక్ ప్రాంగణంలో శరత్ కంటి దావకాన బృందం చే ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. కెనరా బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ ఉచిత కంటి పరీక్షల కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ నవీన్ మాట్లాడుతూ ఆత్మకూరు మండల ప్రజలు ఉచిత కంటి పరీక్షల కార్యక్రమం లో పాల్గొని విజయవంతంగా చేశారని ఆనందం వ్యక్తం చేశారు. సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## జోనల్ పోలీస్ డ్యూటీ మీట్ లో మెడల్ సాధించిన వంగర ఎస్ఐ



భీమదేవరపల్లి, జూలై 04(మేజర్ న్యూస్ సూర్య): జోనల్ పోలీస్ డ్యూటీ మీట్ లో వంగర ఎస్ఐ దివ్య అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. గత మూడు రోజులుగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో జోనల్ పోలీస్ డ్యూటీ మీట్ ను నిర్వహించారు. ఈ డ్యూటీ మీట్ లో కంప్యూటర్ పరిజ్ఞానం, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్, బాంబ్ డిస్పోజల్ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వంగర ఎస్ఐ దివ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా శుక్రవారం మెడల్ అందుకున్నారు. అదేవిధంగా రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి పోలీస్ డ్యూటీ మీట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని పోలీస్ కమిషనర్ ఆమెను అభినందించారు.








## ఆపరేషన్ కగార్ పేరుతో ఎన్కౌంటర్ అవుతున్న అమాయక గిరిజనులు

## దొడ్డి కొమరయ్య ఆశయ సాధనకై పోరాడుదాం

## బిజెపి వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నాం

## సిపిఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ

## ఘనంగా దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి వేడుకలు

దేవరుప్పుల జూలై 04 మేజర్ న్యూస్ (సూర్య):రజాకార్ల పాలనలో దొరల గడీల పాలన అంతమొందించడానికి తుపాకీ తూటలకు ఏదురోడ్డి తెలంగాణ సాధనకై అమరుడైన మన వేగుచుక్క దొడ్డి కొమరయ్య అని సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ కొనియాడారు. శుక్రవారం దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని దేవరుప్పుల మండలంలోని దొడ్డి కొమరయ్య స్వగ్రామం కడవెండిలో సిపిఐ మండల కార్యదర్శి జీడి ఎల్లయ్య ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ గ్రామంలోని అమరుల అమరవీరుల స్థూపాలకు పూలమాల వేసి డప్పు చప్పుళ్ళు కోలాటాల ఆటలతో ర్యాలీగా వెళ్లి దొడ్డి కొమురయ్య స్థూపానికి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి సిపిఐ జెండాను ఎగురవేశారు. అనంతరం దొడ్డి కొమరయ్య స్మారక భవనంలో జీడి ఎల్లయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో కె.నారాయణ, రాష్ట్ర జిల్లా నాయకులు మాట్లాడారు. నిజాం సర్కారు హయాంలో విస్నూర్ కేంద్రంగా దేశ్‌ముఖ్ రాంచంద్రారెడ్డి గ్రామాలపై ఆధిపత్యం నడుస్తుండగా ఆయన తల్లి జానకమ్మ దొరసాని కడవెండి కేంద్రంగా దేవరుప్పుల మండలంలో దేశ్‌ముఖ్ ప్రజల మానప్రాణాలతో ఆకృత్యాలకు చెలగాటం ఆడిరదన్నారు. ఈ క్రమంలో దొడ్డి కొమరయ్య వారి వికృత చేష్టలకు ఎదురొడ్డి నిలిచి తొలి అమరుడు అయ్యాడన్నారు. దొడ్డి కొమురయ్య ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని కోరారు. అడవులను కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్పి ఖనిజ సంపదను దోచుకోవడానికి ఆదివాసీలను అడవుల నుండి పంపించడానికి కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో అమాయక గిరిజనులను చంపుతున్నారని మండిపడ్డారు. ఎందరో మహనీయుల అమరత్వం స్ఫూర్తితో ఏర్పడ్డ తెలంగాణలో ప్రస్తుతం రాచరిక పాలన నడుస్తోందని అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం పేదల కోసం ప్రశ్నించే పౌరహక్కుల నేతలపై అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టి విస్తృత చేష్టలకు పాల్పడుతోందన్నారు. భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చి దోపిడీదారులకు కొమ్ముకాస్తుందని, ప్రజల కోసం పోరాడే వారిపై కేసులు పెట్టి బేడీలు వేసి జైల్లో పెడుతున్నారని మండిపడ్డారు. నల్లధనాన్ని వెనక్కి తీసుకువస్తానన్న ప్రధాని మోడీ దేశవ్యాప్తంగా 28 మంది పన్ను ఎగవేత దారుల్లో 27 మంది ప్రధాని మోడీ స్వరాష్ట్ర గుజరాత్ కు చెందిన వారేనని అన్నారు. అమిత్ షా ఒక నేరపూరిత చరిత్ర నుంచి వచ్చాడని, అలాంటి వారు కేంద్ర హెూం శాఖ మంత్రి అయ్యారని అలాంటి ప్రభుత్వం ప్రభుత్వమే కాదని వామపక్షాలంత కలిసి భవిష్యత్తులో పోరాటం సాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు అరుణోదయ రాష్ట్ర సాంస్కృతిక సంఘం నాయకురాలు విమలక్క ఎంపీసీఐ రాష్ట్ర నాయకులు గోనె కుమారస్వామి ఎక్స్ ఎమ్మెల్యే సీపీఐ జనగామ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలు పాతూరి సుగుణమ్మ సిపిఐ జనగామ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న సిపిఐ జనగామ జిల్లా సహాయ కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చొప్పరి సోమయ్య సిపిఐ జిల్లా రైతు సంఘం నాయకులు బిల్లా తిరుపతి రెడ్డి ఏఐటీయూసీ జిల్లా నాయకులు మోడే శ్రీశైలం నాయకులు బెజగం ఎల్లయ్య ఎడ్ల సత్యనారాయణ భాషిపాక సోమన్న రుద్రోజు ఉప్పలయ్య మామిడాల ప్రశాంత్ పెద్ది భాస్కర్ సిపిఐ రాష్ట్ర జిల్లా గ్రామ నాయకులు దొడ్డి కొమరయ్య కుటుంబీకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సూడెంట్స్ “ఎలక్షన్”మాక్ పోలీంగ్
# ప్రశాంతంగా విద్యార్ధి కమిటీ ఎన్నికలు









డోర్నకల్ జూలై 04: మేజర్ న్యూస్ (సూర్య)మన ఎన్నికల వ్యవస్థ ఎలా పనిచేస్తుందో విద్యార్ధులకు అర్దం కావాలనే ఉద్దేశంతో స్కూల్ కమిటీ ఎన్నికలు నిర్వహంచారు.విద్యార్థుల్లో ఎన్నికల మీద అవగాహన కల్పించడానికి డోర్నకల్ మండల కేంద్రంలోని పీయం శ్రీ జెడ్పి.హెచ్.ఎస్ నమూనా ఎన్నికలను నిర్వహించింది. ఇందులో భాగంగా స్కూల్ కెప్టెన్,స్పోర్ట్స్,కల్చరల్, డిసిప్లీన్,స్వచ్ఛ భారత్ కెప్టెన్లను అన్ని తరగతుల విద్యార్థులు ఓటు వేసి ఎన్నుకున్నారు.స్కూల్ లోని ఉపాధ్యాయుల సహాకారంతో ఈ ప్రక్రియ మొత్తం విజయవంతంగా పూర్తి చేశారు. నిజమైన ఎన్నికలకు ఏ మాత్రం తీసిపోకుండ ఎన్నికల గుర్తులు కేటాయించటం దగ్గర నుండి ప్రచారం చేసుకోవటం,అభ్యర్థుల వాగ్దానాలు,పోలీసులు,ఎలక్షన్ ఆఫీసర్లు, బాలెట్ పాపర్లు , రహస్య ఓటింగ్,బ్యాలెట్ బాక్స్ సీలింగ్, కౌంటింగ్,ఫలితాల విడుదల, ఇలా మొత్తం ప్రక్రియ చాలా పకడ్బందీగా అమలు చేశారు.మైనర్లైన స్కూల్ విద్యార్దులకు తమ స్కూల్ నాయకుడిని ఎన్నుకోవాటానికి డోర్నకల్ పీయం శ్రీ జెడ్పీ స్కూల్ వేదికైయింది. స్కూల్ లోని వివిధ శాఖల్లో తమ లీడర్లను నియమించుకోవటం వల్ల పాఠశాలలో క్రమశిక్షణ, పారిశుధ్యం,క్రీడలు,కల్చరల్ తో పాటు చదువులో లోటుపాట్లు లేకుండా పారదర్శకత లోపించకుండా చర్యలు తీసుకోవచ్చనే భావనతో ఈ ఎన్నికలు జరిగాయి.ఎన్నికల వ్యవస్థ ఎలా పనిచేస్తుందో పిల్లలకు అర్థం కావాలనే ఉద్దేశంతో స్కూల్ ఆవరణలో ఎన్నికలు నిర్వహించటం జరిగిందని హెచ్.యం బండి నర్సింహా రావు తెలిపారు.టెక్ట్స్ బుక్స్ లో ఎన్నికల నిర్వహణ, ప్రియతమ నాయకులను ఎన్నుకునే పద్ధతి గురించి పాఠాలు ఉన్నప్పటికీ, పిల్లలే ఎన్నికలు నిర్వహించి ఒక నాయకుడిని ఎన్నుకునే అవకాశం కల్పించడం వలన పిల్లలకి ఎన్నికల ప్రక్రియ మొత్తం చాలా స్పష్టంగా అర్థం చేసుకునే అవకాశం ఉందన్నారు. విద్యార్దుల కమిటీకి ఈ నెల 2వ తేదిన నోటిఫిషన్,నామినేషన్, విత్త డ్రాలు, ఫైనల్ లీస్ట్,పోటీ దారుల ప్రకటణ తదనంతరం ఎన్నికల నిర్వహించారు. ఇందుకు గాను 5 పోలీంగ్ బూత్ లో10 మంది పోలీంగ్ ప్రిసైడింగ్ అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల నియమించారు. స్కూల్ విద్యార్ది విభాగం అధ్యక్షుల, ప్రధాన కార్యదర్శి, వైస్ ప్రెసిడెంట్, స్పోర్స్, కల్చరల్ సెక్రెటరీలకు ఎన్నికల నిర్వహించారు.211 మంది విద్యార్దుకు (85 శాతం) ఓటింగ్ జరుగగా పిల్లలు కూడా పెద్దవాళ్ల కన్నా చాలా క్రమశిక్షణతో ఎన్నికలల్లో పాల్గొన్నారని ఎన్నికల అధికారి టీచర్ అప్పిరెడ్డి తెలిపారు.సాధరణ ఎన్నికలకు తీసిపోకుండా విద్యార్ధి కమిటీ ఎన్నికలు నిర్వహించామని అసిస్టెంట్ ఎన్నికల్ అధికారి శంకర్ తెలిపారు. సాధారణ ఎన్నికల మాదిరిగానే పాఠశాలలో బాల సంసద్ ఎన్నికలను పూర్తి స్థాయిలో నిర్వహించామ్మనారు. స్కూల్ సీసీ కెమెర పర్యవేక్షణలో విద్యార్దుల నుండే పోలీస్ అధికారుల్లో విద్యార్దులను నియమించి పూర్తి పారదర్శంగా ఎన్నికలు నిర్వహించామన్నారు. ఎలక్షన్స్‌లో విజయం సాధించిన విద్యార్థులకు రాజ్యాంగ విలువలను పెంపొందించే సహ-పాఠ్యాంశ కార్యకలాపాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.ఎన్నికల తయారీ: అట్టడబ్బతో ఒక బ్యాలెట్ బాక్స్ తయారు చేసారు. ఓటర్లు గోప్యతతో ఓటు వేయడానికి తరగతి గదిలో ఒక మూలను ఇది ఏర్పాటు చేసారు.పోలింగ్:10 మంది ఉపాధ్యాయులను ప్రిసైడింగ్ ఆఫీసర్లుగా నియమించారు. ఒక టీచర్ వేళ్లకు సిరా వేయగా, ఒకరు పేర్లను జాబితా చేసి విద్యార్థుల (ఓటర్ల) సంతకాలను బ్యాలెట్ పత్రాన్ని అందించాడు. క్రమశిక్షణను పాటిస్తూ క్యూను నిర్వహించారు. ఓటింగ్ రోజు విద్యార్థులు సాధారణ రోజుల కంటే ఎక్కువ.హజరైయ్యారు. పోలింగ్ ప్రక్రియ మూడు గంటల పాటు కొనసాగింది.ఓటింగ్ పూర్తయిన తర్వాత, బ్యాలెట్ పెట్టెను సీలు చేసి కార్యాలయంలో భద్రపరిచారు.పోలింగ్.. లెక్కింపు: ఉపాధ్యాయులు తమ ఎన్నికల విధుల సమయంలో పంచాయతీ, సార్వత్రిక ఎన్నికల విధానాలను అనుసరించి ఫలితాలు ప్రకటించారు. విద్యార్థులలో గెలుపు ఓటముల ఉత్కంఠ వాతావరణంలో అభ్యర్దుల ప్రకటణ జరిగింది. చదువు, క్రమశిక్షణ,పోరాటం పఠిమ, నాయకత్వ లక్షణాలు కలిగి,విశ్వాసపాత్రులైన విద్యార్థుల గెలిచారు. విద్యార్థుల భోజనాంతరం ముందు సమావేశ పరిచి అభ్యర్థుల సమక్షంలో బ్యాలెట్ పెట్టెను తెరిచారు. అభ్యర్థులు బ్యాలెట్ పెట్టెను తమ ముందు తెరిచినట్లు తెలిపే కాగితంపై సంతకం చేసి లెక్కింపు ప్రారంభించారు. మూడు వేర్వేరు గ్రేడ్‌లకు ఒక్కొక్క ఉపాధ్యాయుడు బాధ్యత వహించాడు. ప్రధానోపాధ్యాయుడు ప్రతి అభ్యర్థికి వచ్చిన ఓట్లను నమోదు చేయడం ప్రారంభించారు. గెలుస్తారని భావించిన అభ్యర్థులు చాలా తక్కువ ఓట్లను పొందడంతో ఫలితాలు ఉపాధ్యాయులను ఆశ్చర్యపరిచాయి. స్కూల్సూడెంట్స్ అధ్యక్షుడిగా రాజేష్, ప్రధాన కార్యదర్శిగా స్వాతి,ఉపాధ్యక్షులు గా నటంకర్, హనియ నిహార్,దొరాజ్జు లక్ష్మి ప్రసన్న,స్పోర్స్ సెక్రెటరిగా శ్యామ నికిల్, కల్చరల్ సెక్రెటరి శ్యామ సంతోష్ లను విద్యార్దులు ఎన్నుకున్నారు

## ఖర్గే సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు
## - జెండా ఊపి వాహనాలను ప్రారంభించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్



ఆత్మకూరు, జులై 04, మేజర్ న్యూస్( సూర్య) : రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకోసం హైదరాబాద్ లో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ సభకు మండల పార్టీ అధ్యక్షుడు కమలాపురం రమేష్ ఆధ్వర్యంలో మండల, గ్రామ ముఖ్య నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రమేష్ పార్టీ జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. ఈ సభలో ముఖ్య అతిథిగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పాల్గొని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడం కోసం వారికి దిశా నిర్దేశం చేయనున్నారని రమేష్ తెలిపారు. సభకు ఆత్మకూరు మండలంలోని అన్ని గ్రామాల నుండి తరలి వెళ్ళినట్లు తెలియజేశారు.

## అన్యాక్రాంతమైన దేవుని భూములు స్వాధీనం
## దేవాదాయ, ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రామల సునీత



భీమదేవరపల్లి, జూలై 04(మేజర్ న్యూస్ సూర్య):అన్యాక్రాంతమైన దేవాలయ భూములను తిరిగి స్వాధీన పర్చుకునేందుకు చర్యలు చేపట్టినట్లు దేవాదాయ, ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రామల సునీత తెలిపారు. శుక్రవారం హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయాన్ని సందర్శించారు. ముందుగా స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అన్యాక్రాంతమైన భూములను తిరిగి స్వాధీన పర్చుకునేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 1062 దేవాలయాలు ఉండగా, ఇందులో 46 దేవాలయాల్లో ఆదాయం సమకూరుతున్నట్లు వెల్లడించారు. 458 దేవాలయాలకు ధీపదూప నైవేద్య పథకం అందిస్తున్నామని, కొత్తగా 252 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కమిషనర్ ఆదేశాల మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న భూముల్లో సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రయోగాత్మకంగా మహబూబాబాద్ జిల్లాలోని అగస్తీశ్వర ఆలయ భూముల్లో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు వెల్లడించారు. వర్షాలు సమృద్ధిగా కురిస్తే ఆలయాల్లోని భూముల్లో వన మహోత్సవ కార్యక్రమాలను చేపడతామన్నారు. దేవాలయాల అభివృద్ధి కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు.

# ఘనంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదినోత్సవ వేడుకలు





**ఎర్రబెల్లి జన్మదినోత్సవం సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం**

**నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత ఎర్రబెల్లిదే**

**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది శూన్యం**

**బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి**

**బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్**

దేవరుప్పుల జూలై 04 మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా ప్రాంగాణంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి పార్టీ ముఖ్య నాయకులతో కలిసి కేక్ కట్ చేసి అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మరిన్ని ఉన్నత స్థాయి పదవులను అధిరోహించి నిత్యం ప్రజా సేవలో నిమగ్నమై ఉండాలని ఆకాంక్షించారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత ఎర్రబెల్లిదే అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది శూన్యమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ గాంధీ నాయక్ మాజీ మండల అధ్యక్షులు బస్వ మల్లేశం ప్రధాన కార్యదర్శి చింత రవి మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రామ్ సింగ్ నాయక్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ బీఆర్ఎస్ జిల్లా నాయకులు అల్లం ప్రదీప్ రెడ్డి మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు సీనియర్ నాయకులు జేరిపోతుల సాయిలు జోగు సోమనరసయ్య ఆలకుంట్ల యాదగిరి చిలిపురం సోమయ్య ఎండి కాసీమ్ మజార్ పాషా కూతాటి నరసింహులు తీగల సత్తయ్య కొత్త జలంధర్ రెడ్డి అనంతోజు కృష్ణమూర్తి మల్లిపెద్ది శ్రీనివాస్ రెడ్డి శీల తిరుమలేష్ తాటిపెల్లి మహేష్ బస్వ వెంకన్న దుబ్బాక రత్నాకర్ రెడ్డి కారుపోతుల బిక్షపతి మైదం జోగేశ్వర్ కోతి ప్రవీణ్ గండిపల్లి యాకయ్య తోటకూరి క్రిష్టయ్య లొడంగి వెంకటేశ్వర్లు మేకపోతుల నరసింహులు బోనగిరి యాకస్వామి మాచర్ల బాబు గేమా నాయక్ దేవా నాయక్ రాజన్న నాయక్ చింత యాదగిరి వర్రె మధు ఎర్రయ్య గోపాల్ దాస్ మల్లేష్ గొడిశాల మల్లేష్ నక్క రమేష్ తోటకూరి దశరథ తోటకూరి రామచంద్రు నియోజకవర్గ యూత్ అధ్యక్షులు గడ్డం రాజు మండల యూత్ అధ్యక్షుడు బానోతు నవీన్ నాయక్ చింత పరశురాములు మేడ విద్యాసాగర్ కత్తుల సుధాకర్ సులుగూరి మహేష్ రాజ్ కుమార్ ఆనంద్ తాళ్లపల్లి మహేష్ బీఆర్ఎస్వీ మండల అధ్యక్షులు మధు గుండె రమేష్ నలుగూరి పరుశురాములు మేడ దయాకర్ వడ్లకొండ వినయ్ కారుపోతుల గిరి వంగ అర్జున్ పానుగంటి కృష్ణ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు సోషల్ మీడియా కో-ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య జీవితం స్ఫూర్తిదాయకం







**సిపిఎం ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి వేడుకలు**

**సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి**

దేవరుప్పుల జూలై 04 మేజర్ న్యూస్ (సూర్య):జమీందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా సామాజిక న్యాయం కోసం పోరాడి అమరుడైన దొడ్డి కొమరయ్య జీవితం స్ఫూర్తిదాయకమని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. శుక్రవారం దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామంలో సిపిఎం మండల కార్యదర్శి ఇంటి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి సందర్భంగా దొడ్డి కొమరయ్య స్వగ్రామంలోని ఆయన స్మారక స్థూపానికి, విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ బొట్ల శేఖర్ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి జోగు ప్రకాష్ సుంచు విజేందర్ ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు బొట్టు సూరి సిపిఎం కార్యకర్తలు గ్రామ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# క్రియాశీల కార్యకర్తల సమ్మేళనానికి తరలిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

దేవరుప్పుల జూలై 04 మేజర్ న్యూస్ (సూర్య):పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరామ్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ఎల్బీ స్టేడియం ప్రాంగాణంలో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి అధ్యక్షుల క్రియాశీల కార్యకర్తల సమ్మేళన కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే పాల్గొనే బహిరంగసభకు భారీగా తరలి వెళ్లారు. క్రియాశీల కార్యకర్తల సమ్మేళనానికి తరలి వెళ్లిన వారిలో మాజీ మండల అధ్యక్షులు ఉప్పల సురేష్ బాబు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు కాడబోయిన గణేష్ ఇనుముల నాగరాజు భూక్య సజ్జన్ నాయక్ ఎండి గులాం రసూల్ సీనియర్ నాయకులు కాసారపు ధర్మారెడ్డి తోటకూరి పాండుకృష్ణ మండల యూత్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న రామ్ చంద్రు నాయక్ ఓడపల్లి రవి బోనగిరి యాకస్వామి రెడ్డిరాజుల రమేష్ దావెర అనిల్ దౌపాటి రవి జక్కుల గంగరాజు మాజీ ఎంపీటీసీ ఎండి జాకీర్ పోతిరెడ్డి లీనారెడ్డి బానోతు మహేందర్ గుగులోతు రాజేందర్ నరేందర్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పుల ఉప్పలయ్య ఒడపల్లి పుల్లయ్య వంగ దశరథ తోటకూరి వెంకన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వడ్లకొండ తార మహిళా అధ్యక్షురాలు భాగాల మాలతి రెడ్డి ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు కొంగరి ఉమేష్ దౌపాటి నరసింహులు కార్యకర్తలు మహిళలు తదితరులు తరలి వెళ్లారు.

